Email : telanganaveenaofficial@gmail.com

Title Code : 12280


# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com

సంపుటి :1 | సంచిక: 323 | హైదరాబాద్ | గురువారం | 08 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-







## కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం



- స్కిల్ వర్సిటీ ఏర్పాటు చేసిన ప్రాంతంలోనే నిర్మాణం
- అమెరికా పర్యటనలో దీనిపైనా సిఎం ప్రస్తావన

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 07:** తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో మరో కొత్త నగరాన్ని నిర్మిస్తానని చెప్పిన సీఎం రేవంత్ రెడ్డి దాన్నే చూపించి పెట్టుబడులు పెట్టాలని పారిశ్రామిక వేత్తలను ఆహ్వానిస్తున్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు, వివిద పారిశ్రామికవేత్తల అవసరాలు, వారి సూచనలు, ప్రభుత్వ ఆలోచనలతో సరికొత్త పారిశ్రామిక విధానం తీసుకొస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఫ్యూచర్ సిటీని హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేస్తామని చెబుతున్నారు. అత్యాధునిక హంగులతో కాలుష్యానికి, ట్రాఫిక్ సమస్యల్లేకుండా ఈ సిటీ నిర్మించబోతున్నట్టు వారికి వివరిస్తున్నారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి ముచ్చెర్లలో ఏర్పాటు చేయబోయే పోర్ట్ సిటీని ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడున్న మూడు సిటీల్లో భారీగా కాలుష్యం, ట్రాఫిక్ ఇబ్బందులు ఉన్నందున చాలా కంపెనీలు రావడానికి ఇబ్బంది ఎదురవుతోంది. అందుకే నాల్గో సిటీని తెరపైకి తీసుకొచ్చిన రేవంత్ రెడ్డి పారిశ్రామికవేత్తలకు పరిచయం చేస్తున్నారు. అక్కడ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తోపాటు అన్ని రకాల సౌకర్యాలు

వివరాలు 2లో




## చేనేతకు అన్ని విధాలుగా అండగా ఉంటా...

- జీఎస్టీ రద్దు కోసం కేంద్రంతో పోరాడుతా
- బిసిలకు 33శాతం రిజర్వేషన్లకు అసెంబ్లీలో తీర్మానిస్తా
- చేనేత సభలో చంద్రబాబు ప్రకటన
- స్టాళ్లను సందర్శించి..భువనేశ్వరి కోసం రెండు చీరల కొనుగోలు

**తెలంగాణ వీణ/విజయవాడ,ఆగస్టు 07 :** చేనేత కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఏపీ సీఎం చంద్రబాబు భరోసా ఇచ్చారు. చేనేతకారులకు ఇచ్చిన అన్ని పథకాలనూ వైకాపా సర్కారు రద్దు చేసిందని మండిపడ్డారు. కార్మికుల ఆదాయం పెరిగేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విజయవాడలో జాతీయ చేనేత దినోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. స్టాళ్లలో ఉత్పత్తులు పరిశీలించి చేనేత కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా తన సతీమణి భువనేశ్వరికి రెండు చీరలు కొనుగోలు చేశారు. చట్టసభల్లో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేస్తామని ప్రకటించారు. ఇది పార్లమెంటులో చట్టరూపం దాల్చేలా పోరాటం చేస్తామన్నారు. వెనకబడిన వర్గాల్లో అనేక కులాలు ఉన్నాయని, వారి అభ్యున్నతికి కృషి చేస్తానని అన్నారు. నామినేటెడ్ పోస్టుల్లో బీసీలకు న్యాయం చేస్తాం. తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, స్పీకర్ పదవులను బీసీలకే ఇచ్చాం. మంత్రివర్గంలోనూ అగ్రస్థానం కల్పించిన పార్టీ మాది. బీసీలు.. ఆది నుంచీ పార్టీకి అండగా ఉన్నారు. స్థానిక సంస్థల్లో మళ్లీ రిజర్వేషన్లు తెస్తాం. చేనేత రంగంలో సమగ్ర విధానం తీసుకొస్తాం. చేనేతకారుల్లో

వివరాలు 2లో

వైఎస్ జగన్ అక్రమాస్తుల

## కేసు విచారణ

- నవంబర్ 11కు వాయిదా వేసిన సుప్రీం



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 07:** మాజీ సీఎం వైఎస్ జగన్ అక్రమాస్తుల కేసు విచారణ నవంబర్ 11కు వాయిదా పడింది. జగన్ అక్రమాస్తుల కేసులపై గతంలో ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు వేసిన పిటిషన్‌పై బుధవారం సుప్రీం కోర్టులో జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలో విచారణ జరిగింది. ఈ విచారణకు ఏఎస్‌జీ హాజరు కాకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. వెంటనే విచారణకు హాజరుకు రప్పించాలని ఆదేశాలు జారీ చేయగా విచారణను మధ్యాహ్నానికి వాయిదా వేసింది. తిరిగి కోర్టు ప్రారంభం అయిన తరువాత విచారణ ప్రారంభం కాగా అదనపు సొలిసిటర్ జనరల్ (ఏఎస్‌జీ) అందుబాటులో లేరని జస్టిస్‌కు ప్రతివాదులు వివరించారు. దీంతో కేసును నవంబర్ 11కు వాయిదా వేశారు. ఇలాంటి కేసుల విచారణలో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం చేపట్టాలని సూచించారు. ఇప్పటికే మార్గదర్శకాలు ఉన్నందున వాటిని అనుసరించాల్సిందేనని, అవే మార్గదర్శకాలు సీబీఐకి కూడా వర్తిస్తాయని జస్టిస్ సంజీవ్ ఖన్నా స్పష్టం చేశారు.

## బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

- ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం
- న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక




## పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

- మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యా
- ఆదిలాబాద్‌ను గుండెల్లో పెట్టి చూసుకుంటా
- త్వరలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఆర్థిక ఇబ్బందులున్నా హామీలు అమలు చేస్తున్నం
- ప్రతి రూపాయినీ జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నం
- హామీ ఇచ్చినట్టే ధరణి బంగాళాఖాతంలో వేశాం
- నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం
- పిప్రిలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**తెలంగాణ వీణ/ఆదిలాబాద్,ఆగస్టు 07 :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నామని చెప్పారు. ఆదిలాబాద్ జిల్లా పిప్పిరిలో రూ.20.50 కోట్లతో పలు అభివృద్ధి పనులకు భట్టి విక్రమార్క భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ఎన్నికలకు ముందు తాను ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో ప్రారంభించిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర చరిత్రాత్మకమని భట్టి విక్రమార్క అన్నారు.

వివరాలు 2లో


## రైతుల ఆత్మహత్యలు బాధాకరం: హరీష్ రావు



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 07:** ఖమ్మం జిల్లాలో రైతులు ఆత్మహత్యలకు పాల్పడటం దురదృష్టకరమని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఖమ్మం రూరల్ మండలం జాన్‌పహాడ్ తండాకు చెందిన రైతు ఏలేటి వెంకట్‌రెడ్డి మృతి బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. పురుగుల మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసిన వెంకట్‌రెడ్డి మూడు రోజుల పాటు మృత్యువుతో పోరాడి మరణించడం ప్రజాపాలనపై రైతులు కోల్పోతున్న నమ్మకానికి నిదర్శనమని చెప్పారు. ఇటీవలే ఖమ్మం జిల్లాలోని చింతకాని మండలంలో జరిగిన రైతు ఆత్మహత్య ఘటన మరువక ముందే మరో రైతు మరణించడం శోచనీయమని హరీశ్‌రావు అన్నారు. రైతులు అధైర్యపడవద్దని.. ఏమైనా సమస్యలుంటే పోరాడి పరిష్కరించుకుందామని తెలిపారు. చావు సమస్య పరిష్కారానికి మార్గం కాదని అన్నారు.

## తెలంగాణ సహా 12 రాజ్యసభ స్థానాలకు ఉపఎన్నికల ప్రకటన జారీ

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 07 :** రాజ్యసభ ఉప ఎన్నికలకు ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. ఖాళీగా ఉన్న 12 రాజ్యసభ స్థానాలకు సిఈసి ప్రకటన జారీ చేసింది. తెలంగాణ నుంచి రాజ్యసభ ఎంపీ కేశవరావు రాజీనామా చేయడంతో ఖాళీ అయిన స్థానికి కూడా ఎన్నికలు జరుగనున్నాయి. సెప్టెంబర్ 3వ తేదీన ఉప ఎన్నికల పోలింగ్, అదే రోజు సాయంత్రం ఐదు గంట ల నుంచి లెక్కింపు. నామినేషన్ల ఉపసంహరణ ఆగస్టు 26, 27న ఉండనున్నాయి. కెకె కాంగ్రెస్‌లో చేరినందున ఆయన ఖాళీ చేసిన సీటు కూడా కాంగ్రెస్‌కే వచ్చేలా ఉంది. కాగా 12 రాజ్యసభ స్థానా ల్లో 11స్థానాలు ఎన్డీయే కూటమే దక్కించుకోనుందని తెలుస్తోంది.




## త్వరలో లోక్ సభలో ప్రవేశ పెట్టబోతున్న వక్ఫ్(సవరణ) బిల్లు



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 07 :** ప్రభుత్వం వఖ్ఫ్ (సవరణ) బిల్లు 2024ను త్వరలో లోక్ సభలో ప్రవేశపెట్టనున్నది. వక్ఫ్ చట్టం 1995కు కొన్ని మార్పులు తెచ్చి ఈ కొత్త బిల్లును ప్రవేశపెట్టనున్నారు. ఈ కొత్త బిల్లు ప్రకారం 'జిల్లా కలెక్టర్లకు' కొన్ని అధికారాలను కల్పించారు. దాని ప్రకారం వక్ఫ్ చట్టం కు సంబంధించిన వివాదాలను పరిష్కరించే అధికారాలు కలెక్టరుకు కల్పించారు. ముసాయిదా బిల్లు లో 'వక్ఫ్' పదాన్ని 'యూనిఫైడ్ వక్ఫ్ మేనేజ్ మెంట్, ఎంపవర్ మెంట్, ఎపిసియన్సీ అండ్ డెవలప్ మెంట్' అని మార్చారు. ఇదిలావుండగా వక్ఫ్ చట్టం 1995లో మార్పులు చేసిన సవరణ బిల్లును ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెడితే దానిని వ్యతిరేకిస్తామని అనేక ప్రతిపక్ష పార్టీలు తెలిపాయి.




## వయనాడ్ విపత్తును నేషనల్ డిజాస్టర్‌గా ప్రకటించాలి: లోక్‌సభలో రాహుల్ గాంధీ

# చేనేతకు అన్ని విధాలుగా అండగా ఉంటా...

(మొదటి పేజీ తరువాయి)

నైపుణ్యం పెంచి ఆధునిక శిక్షణ ఇప్పిస్తాం. వారికి ఆరోగ్యబీమా కల్పిస్తాం. చేనేత కార్మికులకు జీఎస్టీ తొలగించేందుకు ప్రయత్నిస్తాం. జీఎస్టీ తొలగించకుంటే రియంబర్స్ చేస్తాం అని ప్రకటించారు. నేతన్నలకు రూ.67 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం. నేతన్నలు సామూహికంగా పనిచేసే విధానానికి శ్రీకారం చుడతాం. చేనేత మగ్గాల కోసం రూ.50వేలు సాయం చేస్తాం. ప్రజలంతా చేనేత వస్త్రాలు ధరించాలి. చేనేత పరిశ్రమను కాపాడటం మన బాధ్యత. నెలకు ఒకరోజైనా చేనేత వస్త్రాలు ధరించాలని పిలుపునిస్తున్నానని అన్నారు. చేనేత వస్త్రాలకు ఆన్‌లైన్ మార్కెటింగ్‌ను ప్రోత్సహిస్తాం. చేనేత మరమగ్గాల కార్మికులకు, సౌర విద్యుత్ ప్యానెళ్ల ద్వారా ఉచిత విద్యుత్ అందిస్తాం. చేనేత కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తాం. పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా చేనేతలో సహజ రంగులను ప్రోత్సహిస్తాం అని చంద్రబాబు తెలిపారు. ఏపీలో ఏ శాఖలో చూసినా దోపిడీ, విధ్వంసం, అవినీతి, వ్యవస్థల నిర్వీర్యమే కనబడుతోంది. గతంలో ఎన్నడూ ఇలా జరగలేదు. ఏనాడూ ఇన్ని ఇబ్బందులు చూడలేదు. వ్యవస్థ పూర్తిగా భ్రష్టుపట్టి.. నిర్వీర్యమైంది. ఇబ్బందులు ఉన్నాయని ఇచ్చిన హామీలను వదిలిపెట్టలేదు. తొలి రోజే ఐదు సంతకాలు పెట్టాను. క్యాబినెట్‌లో పెట్టి నిర్ణయాలు చేసి అమలు చేస్తున్నాం. వైకాపా నేతలు ఐదేళ్లలో ప్రజల భూములు, ఆస్తులు కొట్టేశారు. రికార్డులు తారుమారు చేసి పేదలను అనేక ఇబ్బందులు పెట్టారని చంద్రబాబు మండిపడ్డారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు తీసుకొస్తామని చెప్పారు. అట్టడుగు వర్గాలను ఆర్థికంగా, రాజకీయంగా , సామాజికంగా అభివృద్ధి చేస్తామని ప్రకటించారు. చట్టసభల్లో వెనుకబడిన తరగతుల వారికి 33శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో చట్టం కోసం ప్రయత్నిస్తామని అన్నారు. రాబోయే నామినేటెడ్ పోస్టుల్లోనూ బీసీలకు న్యాయం చేస్తామన్నారు.మెగా డీఎస్సీలో 16347 ఉద్యోగాలు ఇవ్వబోతున్నామని తెలిపారు. ల్యాండ్ అండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేశామని తెలిపారు. ఈనెల 15న 100 అన్న క్యాంటీన్లు ప్రారంభిస్తున్నామని తెలిపారు. అన్నదానం చేసే దాతలు అన్న క్యాంటీన్లు ఉపయోగించు కోవాలని సూచించారు. యువత నైపుణ్యం పెంచడానికి స్కిల్ సెంటర్లు ప్రారంభిస్తామని అన్నారు. ప్రయత్నాలతో ఆర్థిక అసమానతలు తొలగించడం సాధ్యమేనని అన్నారు. చేనేత కార్మికుల ఆరోగ్య బీమా కోసం రూ.10 కోట్లు మంజూరు చేస్తానని అన్నారు.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసులో తీర్పు వాయిదా

**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 07:** బీఆర్ఎస్ తరఫున ఎన్నికై కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), దానం నాగేందర్ (ఖైరతాబాద్), తెల్లం వెంకట్రావు (భద్రాచలం)పై స్పీకర్ అనర్హత వేటు వేసేలా అసెంబ్లీ కార్యదర్శికి ఉత్తర్వులు జారీచేయాలంటూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో ఇరుపక్షాల వాదనలు పూర్తయ్యాయి. దీంతో తీర్పును తర్వాత వెలువరిస్తామని జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి బుధవారం ప్రకటించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, కేపీ వివేకానంద, బీజేపీ శాసనసభాపక్ష నేత మహేశ్వర్‌రెడ్డి వేర్వేరుగా దాఖలు చేసిన ఈ పిటిషన్లపై హైకోర్టు లోతుగా విచారణ జరిపింది. పిటిషనర్లు స్పీకర్ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన 10 రోజులకే హైకోర్టును ఆశ్రయించారని దానం, కడియం తరఫు న్యాయవాదులు తెలిపారు. గతంలో జరిగిన ఫిరాయింపులకు సంబంధించి కాంగ్రెస్ నాయకులు దాఖలు చేసిన పిటిషన్‌లో స్పీకర్‌కు నిర్దిష్ట గడువు నిర్ణయించేందుకు ఇద్దరు న్యాయమూర్తుల హైకోర్టు ధర్మాసనం నిరాకరించిందని గుర్తు చేశారు. తాజా పిటిషన్లను కొట్టేయాలని, లేనిపక్షంలో ఆ పిటిషన్లను డివిజన్ బెంచ్‌కి నివేదించాలని కోరారు. దీనిపై పిటిషనర్ల తరఫు న్యాయవాదులు గతంలోనే వాదన వినిపించారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్‌కు నోటీసులు జారీ చేయవచ్చని మణిపూర్ ఎమ్మెల్యేల కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. దీనికి అనుగుణంగా స్పీకర్‌కు హైకోర్టు నిర్దిష్ట గడువు విధించాలని కోరారు.

# అసమానతలను అరికట్టేందుకు రాజ్యాంగం శక్తివంతమైన సాధనం: సీజేఐ

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 07:** అసమానతలను అరికట్టేందుకు రాజ్యాంగం శక్తివంతమైన సాధనమని సీజేఐ చంద్రచూడ్ అన్నారు. అసమానతల నిరోధించేందుకు అవసరమైన వ్యవస్థలు, సంస్థలను రాజ్యాంగం ఏర్పాటుచేసిందని అన్నారు.



# కొత్త సిటీ లక్ష్యంగా సిఎం రేవంత్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

కల్పిస్తున్నట్టు పేర్కొంటున్నారు. మెడికల్, టూరిజం, స్పోర్ట్స్,సాఫ్ట్‌వేర్, ఫార్మా విభాగాలు అక్కడ ఎస్టాబ్లిష్ చేస్తామని వారికి హామీ ఇస్తున్నారు. న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో రేవంత్ రెడ్డి సమావేశ మయ్యారు. ఫార్మా, బయోటెక్, ఐటీ, టెక్నాలజీ, షిప్పింగ్, ఈవీ రంగాలకు చెందిన కంపెనీ ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలు, వారికి కావాల్సిన ఎమినిటీస్ గురించి చర్చించారు. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చే వారికి ఎలాంటి సమస్య రాకుండా చూస్తామని, కంపెనీ విస్తరణ ప్రక్రియను కూడా సులభతరం చేస్తామని హామీ ఇచ్చారు. ఒక్క హైదరాబాద్ కాకుండా తెలంగాణలోని చాలా జిల్లాలు పారిశ్రామిక ఎదుగుదలకు అవకాశాలు ఉన్నాయని వాటిని క్లస్టర్లుగా విభజించి ప్రగతిపథంలోకి తీసుకొస్తా మన్నారు రేవంత్. అందుకే పారిశ్రామికవేత్తలంతా తెలంగాణ వస్తే కలిసికట్టుగా పని చేసి అన్నిరంగాల్లో తెలంగాణను నెంబర్ వన్‌లో నిలుపుదామని పిలుపునిచ్చారు. అనంతరం పలు కంపెనీలు తెలంగాణలో పెట్టుబడి పెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు ఒప్పందలపై సంతకాలు చేశాయి. అలాంటి వాటిలో బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ్ బయో ఒకటి. తెలంగాణ సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ప్లాంట్‌ను ఏర్పాటుకు ఓకే చెప్పింది. తొలి దశలో వెయ్యి కోట్ల పెట్టుబడిలో ఎ÷-లాంట్ నిర్మించనున్నారు. ఈ ప్లాంట్ నిర్మాణంతో 500 మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉద్యోగాలు లభించ నున్నాయి. తెలంగాణలో ఆర్సీసియం కంపెనీ తొలిసారిగా విస్తరించేందుకు ఓకే చెప్పింది. ఈ కంపెనీ రాకతో 500 మందికి ఉద్యోగ అవకాశాలు దొరబోతున్నాయి. హెచ్‌సీఏ హెల్త్‌కేర్ అనే సంస్థ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్‌ను హైదారాబాద్‌లో ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సంస్థ ఇప్పటికే 2024 మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని స్టార్ట్ చేసింది. ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఏఐకు సంబంధించిన ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్‌ను ఏర్పాటుకు ఆమోదం తెలిపింది. వచ్చే మూడేళ్లలో వెయ్యి మందికిపైగా ఉద్యోగులను నియమించు కోనుంది. ఆరు నెలల్లోనే కంపెనీ వర్క్స్ ప్రారంభం కానున్నాయి.

# బీజేపీలో బీఆర్ఎస్ విలీనం దుష్ప్రచారం

**- ఇలాంటి వార్తల ప్రచారంపై కెటిఆర్ ఆగ్రహం**

**- న్యాయపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిక**



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 07:** బీజేపీలో బీఆర్ఎస్ విలీనం లేదు.. అలా తప్పుడు వార్తలు ప్రసారం చేసిన వారిపై న్యాయపరమైన చర్యలు తీసుకుంటాం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పైన, విలీనం లాంటి ఎజెండా పూరిత దుష్ప్రచారం చేస్తున్న మీడియా సంస్థలు, వ్యక్తులు వెంటనే ప్రజలకి వివరణ ఇవ్వాలి. లేదంటే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని కేటీఆర్ హెచ్చరించారు. 24 సంవత్సరాలుగా ఇలాంటి అనేక కుట్రలు, కుతంత్రాలు, కుట్రదారులను ఎదుర్కొన్న పార్టీ మాది. ఇవన్నీ దాటుకొని 24 ఏండ్ల పాటు నిబద్ధతతో, పట్టుదలతో అవిశ్రాంతంగా పోరాడి తెలంగాణ సాధించిన పార్టీ బీఆర్ఎస్. సాధించుకున్న తెలంగాణ సగర్వంగా నిలబెట్టుకొని, అభివృద్ధిలో అగ్రపథాన నిలిపాము అని కేటీఆర్ తెలిపారు. ఆత్మగౌరవం, అభివృద్ధిని పర్యాయపదాలుగా మార్చుకొని ఇతర రాష్ట్రాలకి ఆదర్శంగా ఉండేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దాము. కోట్లాది గొంతుకలు, హృదయాలు తెలంగాణ ఆత్మగౌరవం, తెలంగాణ గుర్తింపు కోసం పోరాడుతున్నాయి కాబట్టే ఇది సాధ్యమైంది. ఎప్పటిలానే బీఆర్ఎస్ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిలబడుతుంది.. పోరాడుతుంది. ఇప్పటికైనా అడ్డగోలు అసత్యాలను, దుష్ప్రచారాలను మానుకోవాలి. పడతాం, లేస్తం, తెలంగాణ కోసమే పోరాడుతాం? కానీ తలవంచం.. ఎన్నటికైనా ఎప్పటికైనా అని కేటీఆర్ తేల్చిచెప్పారు.

# దేశంలో న్యాయ వికేంద్రీకరణ జరగాలి

**- బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్**




**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 07:** దేశ ప్రజలకు సత్వర న్యాయం జరగాలంటే న్యాయవ్యవస్థ వికేంద్రీకరణ జరగాలని బీఆర్ఎస్ నేత, మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ కోరారు. దీనికోసం ఢిల్లీ, కోల్‌కతా, ముంబై, చెన్నై లేదా హైదరాబాద్‌లో సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ లీగల్ సెల్ సభ్యులు సోమా భరత్‌కుమార్, కళ్యాణ్‌రావుతో కలిసి బుధవారం మీడియాతో మాట్లాడారు. సుప్రీంకోర్టులో ప్రస్తుతం 34 మంది న్యాయమూర్తులే ఉన్నారని, ఆ సఖ్యను 64కు పెంచితే తప్పేమిటని వినోద్‌కుమార్ ప్రశ్నించారు. ప్రాంతీయ ధర్మాసనాలు ఉండాలని తాను ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంట్లో లేవనెత్తడమే కాకుండా రాజ్యాంగ చట్ట సవరణకు ప్రతిపాదించిన విషయాన్ని గుర్తుచేశారు. దేశవ్యాప్తంగా 5.1 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. దేశంలో ఇప్పటివరకు లా కమిషన్లు అనేక నివేదికలు ఇచ్చినా, సుప్రీంకోర్టు రీజినల్ బెంచ్‌లు ఏర్పాటు ప్రతిపాదనలనూ కేంద్రం పట్టించుకోలేదని విమర్శించారు. రీజినల్ బెంచ్‌ల ఏర్పాటు అంశాల పరిశీలనకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సమ్మతి అవసరమని, ఆ మేరకు రాజ్యాంగంలోని 130వ ఆర్టికల్‌ను సవరించాలని సూచించారు. రీజినల్ బెంచ్‌లు ఏర్పాటు చేస్తే దేశ సమగ్రత దెబ్బతింటుందంటూ ఢిల్లీలో ఉన్న కొందరు న్యాయమూర్తులు, న్యాయవాదులు చేస్తున్న వాదన అర్థరహితం అని పేర్కొన్నారు. **కేసీఆర్ చొరవ భేష్...** న్యాయ వికేంద్రీకరణకు తెలంగాణ అద్భుత ఉదాహరణని వినోద్‌కుమార్ కొనియాడారు. రాష్ట్ర హైకోర్టు విభజన సమయంలో తెలంగాణకు 24 మంది, ఏపీకి 37 మంది న్యాయమూర్తుల కేటాయింపులు జరిగాయని గుర్తు చేశారు. సత్వర న్యాయం జరగాలంటే న్యాయవ్యవస్థ వికేంద్రీకరణ జరగాలని భావించిన ఆనాటి సీఎం కేసీఆర్ న్యాయమూర్తుల సంఖ్యను 24 నుంచి 42కు పెంచాలన్న ప్రతిపాదనలను కేంద్రం ఆమోదించిందని తెలిపారు. 10 జిల్లాల నుంచి 33 జిల్లాల సంఖ్యకు అనుగుణంగా జిల్లా న్యాయస్థానాలు వచ్చాయని, తద్వారా కేసుల పెండింగ్ సమస్య తగ్గుతుందని చెప్పారు. **కేంద్ర బడ్జెట్‌లో న్యాయవ్యవస్థకు తక్కువ నిధులు : సోమా భరత్‌కుమార్...** కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో న్యాయ వ్యవస్థకు తకువ నిధులను కేటాయిస్తున్నదని బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సోమ భరత్‌కుమార్ విమర్శించారు. బడ్జెట్‌లో 0.1 శాతమే న్యాయ వ్యవస్థకు కేటాయించినట్టు వివరించారు. ప్రపంచ దేశాలతో పోలిస్తే కేసుల పెండింగ్ విషయంలో దేశం 93వ స్థానంలో ఉన్నదని, ఈ నేపథ్యంలోనే దేశానికి వివిధ దేశాల నుంచి పెట్టుబడులు రావడం లేదని తెలిపారు.

# నిండుకుండలా సాగర్ జలాశయం

**- 22 గేట్లు ఎత్తి కొనసాగిస్తున్న నీటి విడుదల**

**తెలంగాణ వీణ/నాగార్జునసాగర్,ఆగస్టు 07:** శ్రీశైలం నుంచి నాగార్జునసాగర్ జలాశయానికి వరద ప్రవాహం కొనసాగుతోంది. దాంతో సాగర్ డ్యామ్ 22 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా.. ప్రస్తుత నీటి మట్టం 584.50 అడుగులకు చేరుకుంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామర్థ్యం 312 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 295.99 టీఎంసీల నీరు నిలువ ఉంది.మరోవైపు శ్రీశైలం జలాశయానికి కూడా వరద భారీగా కొనసాగుతోంది. జలాశయం 10 గేట్లను 12 అడుగుల మేర ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తు న్నారు. శ్రీశైలం జలాశంయ ఇన్ ఫ్లో 2,74,443 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఎ÷-లో 3,72,053 క్యూసెక్కులుగా ఉంది. పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 883.20 అడుగులు. పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.8070 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 205. 6627 టీఎంసీల నీరు నిలువ ఉంది. మరోవైపు సూర్యాపేట జిల్లాలోని పులిచింతల ప్రాజెక్టు ఇన్‌లో 3,05,200 క్యూసెక్కులు కాగా.. ఔట్ ఫ్లో 20,000 క్యూసెక్కులుగా ఉంది. పులిచింతలకు ఎగువ నుంచి వస్తున్న వరద 3 లక్షల 27 వేల క్యూసెక్కులు. దాంతో విద్యుత్ ఉత్పత్తి కోసం పది వేల క్యూసెక్కుల నీటిని మళ్లించారు. పులిచింతల పూర్తి నిల్వ సామర్థ్యం 45.77 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం ప్రాజెక్టులో 26.79 టీఎంసీల నీరు నిలువ ఉంది. వరద మరింత పెరగనుండటంతో పులిచింతల దిగువ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచించారు.

# పాదయాత్రలో ప్రజల గుండె చప్పుడు విన్నా

(మొదటి పేజీ తరువాయి)

ఈ క్రమంలో పిప్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు డిప్యూటీ సీఎం భట్టి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇక్కడి ప్రజల ఆశీర్వాదంతోనే తాను 32 రోజుల పాటు పాదయాత్ర చేశానని, ప్రజల గుండె చప్పుడు విన్నానని అన్నారు. రాష్ట్ర ప్రజల సమస్యలు తెలుసుకునేందుక గతంలో రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర చేశాను. గత ఏడాది మార్చి 16న పిప్పిరి నుంచే పీపుల్స్ మార్చ్ ప్రారంభించాను. ఈ ఏడాది మార్చి 16న ఇక్కడే సభ పెట్టాలనుకున్నాం.. కానీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. ఇవాళ జరిగే సభకు చాలా ప్రత్యేకత ఉంది. ఇక్కడి ప్రజల ఆశీర్వాదం వల్లే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. నియోజకవర్గంలో 3,500 ఇళ్లకు తగ్గకుండా ఏడాదిలో 4.50లక్షల ఇళ్లు నిర్మిస్తున్నాం. ఆరోగ్యశ్రీ కింద ఇచ్చే మొత్తాన్ని రూ.5లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచాం అని భట్టి విక్రమార్క అన్నారు. మీ ఆశీర్వాదంతోనే డిప్యూటీ సీఎంను అయ్యానని భట్టి చెప్పారు. పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలన్నీ గుర్తున్నాయని, వాటిని ఒక్కొక్కటిగా కచ్చితంగా అమలు చేస్తామని చెప్పారు. అప్పుడు చెప్పినట్టుగానే ధరణిని బంగాళాఖాతంలో వేశామని తెలిపారు. ధరణిపై కేబినెట్ సబ్ కమిటీ వేశామని, దానిని సమూలంగా ప్రక్షాళన చేస్తామని వివరించారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వెనుకబడిన ప్రాంతం కాదని అన్నారు. ఈ జిల్లాను తాను గుండెల్లో పెట్టి చూసుకుంటానని చెప్పారు. ఆర్థిక ఇబ్బందులున్నా ప్రతి రూపాయిని జాగ్రత్తగా ఖర్చు పెడుతున్నామని,ఆరు గ్యారెంటీల్లో అతి ముఖ్యమైన రుణమాఫీని అమలు చేశామని అన్నారు. నిరుద్యోగులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని చెప్పారు. టీజీపీఎస్సీని ప్రక్షాళన చేశామని, 8 నెలల్లో 30 వేల కొలువులు భర్తీ చేశామని, అసెంబ్లీ సాక్షిగా జాబ్ క్యాలెండర్‌ను కూడా విడుదల చేశామని వివరించారు. ఆడ బిడ్డలకిచ్చిన మాటకోసం మహిళా తల్లులకు మొదటి రోజునే ఫ్రీ బస్ స్కీం ను ప్రారంభించామని చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల ను నిర్మిస్తామని భట్టి చెప్పారు. ఇందు కోసం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షలు ఇవ్వనున్నట్టు ఆయన వివరించారు. తుమ్మిడి హెట్టి ప్రాజెక్టు ను నిర్మించి తీరుతామని అన్నారు రూ. 45 కోట్లు వెచ్చించి పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీంను ప్రారంభిస్తామని వివరించారు.కార్యక్రమంలో స్థానిక నేతలు పలువురు పాల్గొన్నారు.

# రెండు రోజుల పాటు రాష్ట్రంలో భారీ వర్షాలు



**తెలంగాణ వీణ/హైదరాబాద్,ఆగస్టు 07:** తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాల్లో గురువారం నుంచి శుక్రవారం వరకు భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, భూపాలపల్ల, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నారాయణపేట జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశముందని తెలిపింది. ఈ రెండురోజులు ఉరుములు, మెరుపులు,గంటకు 30- నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్, హన్మకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, మెదక్, నాగర్ కర్నూల్, గద్వాల జిల్లాల్లో కూడా వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా గడిచిన 24గంటల్లో ములుగు, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా జోగులాంబ గద్వాల జిల్లా ఘట్టులో 126 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైంది.

# వయనాడ్ విపత్తును నేషనల్ డిజాస్టర్‌గా ప్రకటించాలి: లోక్‌సభలో రాహుల్ గాంధీ

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,ఆగస్టు 07:** కేరళ వాయనాడ్‌లో కొండచరియలు విరిగిపడిన విపత్తుపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రస్తావించారు. ఘటనను జాతీయ విపత్తుగా ప్రకటించాలని.. పరిహారం పెంచాలని, సమగ్ర పునరావాస ప్యాకేజీని ఇవ్వాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. జీరో అవర్‌లో లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వయనాడ్ విపత్తు అంశాన్ని ప్రస్తావిం చారు. వయనాడ్‌లో బాధితులను ఆదుకునేందుకు వివిధ వర్గాలు ముందుకురావడం హర్షణీయమన్నారు.తన సోదరి ప్రియాంక గాంధీతో కలిసి వనయాడ్‌లో పర్యటించామన్నారు. భయంకరమైన విధ్వంసాన్ని, జనాల బాధలను కళ్లారా చూశానన్నారు. కొండచరియలు విరిగిపడి రెండుకిలోమీటర్ల వరకు రాళ్ల కుప్పలు ఉన్నాయన్నారు.విపత్తులో 300 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారని.. పెద్ద సంఖ్యలో జనం గల్లంతయ్యారన్నారు. సంఘటనా స్థలంలో సేవలందిస్తున్న రె స్క్యూ సిబ్బందిని అభినందించారు. తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు అందిస్తున్న సహా యాన్ని సహాయన్ని సైతం ప్రశంసించారు. కొండచరియలు విరిగిపడడంతో ప్రధాన రహదారి తెగిపో యిందని.. దాంతో ప్రభావిత ప్రాంతాలకు చేరుకోవడంలో రెస్క్యూ బృందాలు ఇబ్బందులు ఎదుర్కొన్నాయన్నారు. అయితే ఈ విపత్తులో చాలా సందర్భాలలో కుటుంబంలోని ఒక సభ్యుడు మాత్రమే ప్రాణాలతో బయటపడడం చాలా బాధాకరమన్నారు. వాయనాడ్ ప్రజల సమస్యను లేవనెత్తినందుకు సభకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి నుంచి మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50వేల ఎక్స్‌గ్రేషియాను ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటించిన విషయం తెలిసిందే.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి
8328209811

# నియంతృత్వంపై తిరుగబాటు

శ్రీలంక తరవాత ఇప్పుడు బంగ్లాదేశ్..ఈ రెండు దేశాలు ప్రపంచానికి ఓ పాఠం చెప్పాయి. నేతల నియంతృత్వ ధోరణలు..ప్రజల ఆకాంక్షలను పట్టించుకోని తీరును ప్రపంచానికి తెలియచేశాయి. చరిత్ర తిరగేస్తే..నియంతలకు స్థానం లేదని ఎప్పుడూ నిరూపిస్తూనే ఉంది. బంగ్లా ప్రధాని షేక్ హసీనా నియతృత్వ పోకడలు ఆమెనే గద్దె దించాయి. దేశ విముక్తి పోరాటంలో పాల్గొన్న వారికి రిజర్వేషన్ల పేరుతో తన పార్టీ వారికి లబ్ధి చేకూర్చే విధంగా చేసిన యత్నాలు బెడిసికొట్టాయి. ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను గుర్తించకుండా మొండిగా, నిరంకుశంగా నిర్ణయాలు తీసుకున్నారు. బంగ్లా సుప్రీంకోర్టు రిజర్వేషన్ల కోటాను తగ్గించినా ప్రజల్లో ఆగ్రహం చల్లారలేదు. దీనికితోడు నేతు విలాసాలకు అలవాటు పడుతున్నారు. ప్రజల సొమ్ముతో జల్సాలు చేస్తున్నారు. ఇది ప్రజల్లో ఆగ్రహానికి కారణం అవుతోంది. అదే బంగ్లాదేశ్‌లో తిరుగు బాటుకు బీజం వేసింది. గత కొన్ని వారాలుగా బంగ్లాదేశ్‌లో వేగంగా మారుతున్న రాజకీయ పరిణామాలను పొరుగుదేశాలు, స్నేహితులు గమనిస్తున్నారు. బంగ్లాదేశ్ ప్రధానిగా సుదీర్ఘకాలం పనిచేసన షేక్ హసీనా గతంలో సంక్షోభాలను ఎదుర్కొన్నట్లుగానే ఈ సమస్యను కూడా పరిష్కరించగలరా అని అనుమానాలు వ్యక్తం అయ్యాయి. ఎందుకంటే పరిస్థితులు దిగజారుతున్నా పట్టించుకోకుండా ముందుకు వెళ్లారు. అందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పలేదు. బతుకుజీవుడా అంటే దేశం విడిచి పెట్టా పారిపోవాల్సి వచ్చింది. గతంలో శ్రీలంక ప్రధాని కూడా ఇలాగే పారిపోయారు. స్వేచ్ఛ, నిష్పక్షపాతమైన, విశ్వసనీ యమైన ఎన్నికల ద్వారా 2009లో షేకహేసీనా అధికారం చేపట్టారు. అయితే ఆ తర్వాత 2014, 2018 మరియు 2024లో ఎన్నికలు వివాదాస్పదమైనప్పటికీ.. అధికారాన్ని చేపట్టారు. తన తండ్రి షేక్ ముజ్బీర్ రహమాన్ ప్రతిష్టను అడ్డం పెట్టుకుని ఆమె రాజ్యమేలారు. అయితే దేశంలో అనూహ్యంగా రాజకీయ పరిణామాలు మారిపోయాయి. 15 ఏళ్ల సుదీర్ఘపాలనను ముగిస్తూ సోమవారం ఆమె ప్రధాని పదవికి రాజీనామా చేశారు.

ఉద్యోగాల్లో కోటాను వ్యతిరేకిస్తూ శాంతియుతంగా ప్రారంభమైన విద్యార్థుల నిరసనలు వేగంగా దేశవ్యాప్త ఆందోళనలుగా మారాయి. స్వదేశంలో విదేశాలలో షేక్ హసీనా సాధించిన ఆర్థికాభి వృద్ధిని కప్పిపుచ్చుతూ, ఆమె నిరంకుశత్వం, అవినీతి, బంధుప్రీతిపై అంసతృప్తిని బహిర్గతం చేశాయి. ఓవైపు దేశంలో ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను హరించివేస్తూ, మరోవైపు ఆర్థిక పురోగతి సాధించినంత మాత్రాన ఆ నేత ప్రజాదరణను పొందలేరని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. రిజర్వేషన్ల కోటాను వ్యతిరేకిస్తూ విద్యార్థులు చేపట్టిన శాంతియుత నిరసనలు, వివాదాస్పద రాజకీయ పరిణామాలుగా మారాయి. అయితే ఈ నిరసనలను అణచివేసేందుకు ఆమె సైన్యాన్ని రంగంలోకి దింపారు. దీనిపై ప్రజాగ్రహం పెల్లుబికింది. కర్ఫ్యూ, షూట్ ఎట్ సైట్ ఆదేశాలు, ఇంటర్నెట్‌పై నిషేధం ఉద్యమాలను మరింత ఉధృతం చేశాయి. ప్రదర్శనకారులను 'రజాకార్లు' అని హసీనా పేర్కొనడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. ఈ ఉద్యమాలకు విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సామాజిక సంస్థలు సహా సమాజం లోని విభిన్న వర్గాలు మద్దతు ప్ర కటించాయి. తమ డిమాండ్లు నెరవేరేంతవరకు ప్రధానితో చర్చలకు విద్యార్థులు నిరాకరించారు.ప్రజాస్వామ్య విలువలు, పౌరహక్కులను తుంగలో తొక్కి కేవలం ఆర్థికాభివృద్ధికి మాత్రమే ప్రాధాన్యత నిచ్చే నేతలకు షేక్ హసీనా పతనం ఉదాహరణగా నిలిచింది. ఆమె తండ్రి జైలు శిక్ష అనుభవించినప్పటికీ దేశం విడిచి పారిపోలేదు. హసీనా నిష్క్రమణ బంగ్లాదేశ్ రాజకీయాల్లో గణనీయమైన మార్పును సూచిస్తుంది. హసీనా తన పదవికాలంలో లిఖించదగిన ఆర్థికాభివృద్ధి ని సాధించారు. ప్రపంచం లోనే అత్యంత పేదరిక దేశంగా ఉన్న బంగ్లాదేశ్ ..ఆమె హయాంలో ఆ ప్రాంతంలోనే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థికవ్యవస్థ గా రూపాంతరం చెందింది. పొరుగునే ఉన్న భారతదేశాన్ని కూడా అధిగమిం చింది. దశాబ్ద కాలంలో దేశ తలసరి ఆదాయం మూడింతలైంది. గడిచిన 20 ఏళ్లలో దేశంలో 25 మిలియన్లకు పైగా ప్రజలు పేదరికం నుండి బయటపడ్డారని ప్రపంచ బ్యాంకు అంచనా వేసింది. హసీనా ప్రభుత్వం దేశీయ నిధులు, రుణాలు అభివృద్ధి నిధుల సాయంతో గంగానదిపై 2.9 బిలియన్ డాలర్ల పద్మ వంతెనవంటి ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టులను చేపట్టారు. అయితే ఈ ఆర్థికాభివృద్ధి గణనీమైన ఖర్చుతో కూడుకుంది. దీంతో 2014, 2018 మరియు 2024లో జరిగిన పార్లమెంటరీ ఎన్నికలు తక్కువ ఓటింగ్, హింస, ప్రతిపక్ష పార్టీల బహిష్కరణల మధ్య జరిగాయి. భయం,అణచివేత వాతావరణాన్ని సృష్టించి, నియంత్రణను కొనసాగించడానికి హసీనా ప్రభుత్వం పూర్తి సైన్యాన్ని వినియోగించింది. 2018లో అమలు చేసిన డిజిటల్ భద్రతా చట్టం విమర్శకుల గొంతుకను అణిచివేసేందుకు, ముఖ్యంగా ఆన్‌లైన్‌లో భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడానికి ప్రభుత్వానికి, అధికార పార్టీ కార్యకర్తలకు శక్తివంతమైన ఆయుధంగా మారింది. పత్రికా స్వేచ్ఛ దెబ్బతినింది. హసీనా తన అధికార స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంతో పౌర హక్కులు, క్రమపద్ధతిలో అణచివేసారు. ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతున్న సమయంలోనే ప్రజలమధ్య ఆర్థిక అసమానతలు పెరిగాయి. బ్యాంకు మోసాలు పెరిగాయి. రుణ ఎగవేతదారుల జాబితా పెరిగింది. సిఎల్‌సి పవర్, వెస్ట్రన్ మెరైన్ షిప్‌యార్డ్ రెమెక్స్ ఫుట్‌వేర్ వంటి కంపెనీలు దీవాలతీసిన జాబితాలో అగ్రస్థానంలో నిలిచాయి. 965 కోట్ల నుండి 1,649 కోట్ల బంగ్లాదేశ్ టాకాల వరకు మొండి బకాయిలు పెరిగాయి. పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, ప్రబలమైన అవినీతి, మొత్తం ఆర్థిక పురోగతి ఉన్నప్పటికీ ప్రజల్లో అసంతృప్తికి ఆజ్యం పోసింది. నియంతలకు ఇది గుణపాఠం కావాలి. ఒంటెద్దు పోకడలతో తీసు కునే నిర్ణయాలు ఎప్పటికైనా ప్రజల్లో తిరుగుబాటుకు కారణమ వుతాయి. ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని కాదని తీసుకునే నిర్ణయాలు నిలబడవనడానికి బంగ్లాదేశం ప్రత్యక్ష ఉదాహరణ.

# బంగ్లాలో ఆగని హింసాకాండ

**- వేటాడి వెంటాడి చంపుతున్న హసీనా వ్యతిరేకులు**

**- ఊచకోతకు గురైన 29మంది మృతదేహాల గుర్తింపు**

**- 20మంది అవామీ లీగ్ నేతలుగా గుర్తింపు**

**తెలంగాణ వీణ/ఢాకా,ఆగస్టు 07:** బంగ్లాదేశ్‌లో జరిగిన హింసాకాండలో ఇప్పటికే వందల మంది ప్రాణాలు కోల్పోయారు. ఇంకా కోల్పోతు న్నారు. ఆందోళన కారులు హసీనా అనుచరులను, అక్కడి హిందువులను లక్ష్యంగా చేసుకుని ఊచకోతకు దిగుతున్నారు. ఇది చాలా ఆందోళన కలిగించే విషఫయం ఈ విషయంలో ప్రముఖ ఆధ్యాత్మకవేల్ల జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మాజీ ప్రధాని షేక్ హసీనా పార్టీ అవామీ లీగ్ నేతలకు మృత్యుపాశమైంది. ఆ నేతలను ఆందోళనకారులు వెంటాడి, వేటాడి ఊచకోత కోశారు. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో ఆ అవామీ లీగ్ నేతల మృతదేహాలు లభ్యమవుతుండటమే అందుకు నిదర్శనంగా కనిపిస్తోంది. స్థానిక మీడియా కథనాల ప్రకారం.. బంగ్లాదేశ్ వ్యాప్తంగా 29 మంది మృతదేహాలను గుర్తించారు. అందులో 20 అవామీ లీగ్ నేతలవేనని మీడియా వెల్లడించింది. సాత్ఖిరా ప్రాంతంలో 10 మంది, కొమిల్లాలో 11 మంది దాడుల్లో ప్రాణాలు కోల్పోయారు. అశోక్తలాలో ఒక మూక మాజీ కౌన్సిలర్ ఎండీ షా ఆలం ఇంటికి నిప్పు పెట్టిందని ఒక ప్రత్యక్ష సాక్షి వెల్లడించారు.



దాంట్లో ఐదుగురు టీనేజర్లతో పాటు మొత్తం ఆరుగురు సజీవ దహనమయ్యారు. నటోరె ప్రాంతంలో ఒక ఎంపీ ఇంటికి నిప్పుపెట్టారు. ఆ ఇంట్లోని పలు గదులు, బాల్కనీలు, పైభాగంలో తాజాగా మృతదేహాలు లభ్యమయ్యాయి. ఆదివారం నుంచి తీవ్ర ఆగ్రహంతో ఊగిపోయిన ఆందోళనకారులు అవామీ లీగ్‌తో సంబంధాలు ఉన్నవారిపై విరుచుకుపడ్డారు. వెంటాడి మరీ వారిని ఊచకోత కోశారు. సోమవారం కూడా ఈ హింసాకాండ కొనసాగింది. షేక్ హసీనా ప్రధాని పదవికి రాజీనామా చేశారని తెలియగానే.. ఆమె మద్దతుదారులపై దాడులకు పాల్పడ్డారు. ఈ ఘటనల్లో యువ నటుడు శాంతో, దర్శకుడైన అతడి తండ్రిని అతికిరాతకంగా చంపేశారు. నిరసనకారులు వీరిని చుట్టుముట్టి కర్రలతో కొట్టి చంపినట్లు స్థానిక పోలీసులు ధ్రువీకరించారు. ఈ నటుడు గతంలో హసీనా తండ్రి షేక్ ముజిబుర్ రెహమాన్ బయోపిక్‌లో నటించడం గమనార్హం. ఢాకాలోని ప్రముఖ బంగ్లాదేశీ జానపద గాయకుడు రాహుల్ ఆనందో నివాసానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. నిరసనకారులు దాడి చేయగానే రాహుల్ కుటుంబం అక్కడినుంచి పారిపోవడంతో వారు ప్రాణాలతో బయటపడ్డారు. ప్రస్తుతం వారు రహస్య ప్రాంతంలో తలదాచుకున్నట్లు తెలుస్తోంది. జషోర్ జిల్లాలో అవామీలీగ్ నేతకు చెందిన హోటల్‌కు అల్లరిమూకలు నిప్పుపెట్టిన ఘటనలో 24 మంది సజీవ దహనమయ్యారు. మూడు వారాల ఆందోళనల్లో ఇప్పటివరకు ప్రాణాలు కోల్పోయినవారి సంఖ్య 440కి చేరుకుంది. సోమవారం ఒక్కరోజే 109 మంది మృతి చెందారు. ఇదిలాఉంటే.. రాజకీయ సంక్షోభం తలెత్తిన బంగ్లాదేశ్‌లో తాత్కాలిక ప్రభుత్వానికి మహమ్మద్ యూనస్ నేతృత్వం వహించనున్నారు. ఆయన నోబెల్ శాంతి పురస్కార గ్రహీత. ప్రధానిగా ఉన్న షేక్ హసీనా వైదొలగాల్సి రావడంతో అధ్యక్షుడు మొహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ఉదయం పార్లమెంటును రద్దు చేశారు. తొలుత తాత్కాలిక పరిపాలన యంత్రాంగం ఏర్పాటుకు, తర్వాత కొత్తగా ఎన్నికలు నిర్వహించడానికి మార్గం సుగమం చేశారు. యూనస్‌ను సారథిగా నియమిస్తున్నట్లు మంగళవారం అర్ధరాత్రి సమయంలో ఆయన ప్రకటన వెలువరించారు.

# బంగ్లా హిందువులపై దాడులు

**- వెంటనే స్పందించకుంటే మరింత ప్రమాదం**

**- కేంద్రాన్ని కోరిన జగ్గీ వాసుదేవ్**

**తెలంగాణ వీణ/చెన్నై,ఆగస్టు 07:**బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితులపై ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, ఆధ్యాత్మిక గురువు, సద్గురు జగ్గీ వాసుదేవన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్‌లోని హిందువులను రక్షించేందుకు చర్యలు తీసుకోవాలనిప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. హిందువులపై జరుగుతున్న అఘాయిత్యాలు బంగ్లాదేశ్ అంతర్గత విషయం కాదని పేర్కొన్నారు. మన పొరుగునున్న మైనార్టీల భద్రత కోసం సాధ్యమైనంత త్వరగా చర్యలు చేపట్టాలని కోరారు. వారికి అండగా నిలవకుంటే భారత్ ఏ నాటికి మహాభారత్ అవదని స్పష్టం చేశారు. దురదృష్టవశాత్తు ఈ దేశంలో భాగమైన ప్రాంతం.. పొరుగు ప్రాంతంగా మారిందని గుర్తు చేశారు. ఈ దురాగతాల నుంచి మనజాతికి చెందిన వారిని రక్షించడం మన బాధ్యత అని



జగ్గీ వాసుదేవన్ స్పష్టం చేశారు. బంగ్లాదేశ్‌లోని 27 జిల్లాలో గల హిందువుల నివాసాలు, వారి వ్యాపార సంస్థలపై దాడులు, లూటీలు చేశారని వార్తలు వస్తున్నాయి. బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్లకు సంబంధించి సంస్కరణలు అమలు చేయాలని దేశవ్యాప్త ఆందోళనకు విద్యార్థులు పిలుపునిచ్చారు. దేశ ప్రజలు మద్దతు ప్రకటించారు. దీంతో దేశవ్యాప్తంగా చేపట్టిన ఆందోళనలు, నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆ క్రమంలో వందల మంది మరణించగా, పలువురు తీవ్రంగా గాయపడ్డారు. దీంతో ప్రభుత్వం కర్ఫ్యూ విధించింది. అయినా.. పరిస్థితులు ఏ మాత్రం అదుపులోకి రాలేదు. ÷-రభుత్వం దిగి వచ్చి విద్యార్థులను చర్చలకు ఆహ్వానించింది. అవి కూడా విఫలమయ్యాయి. ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. విద్యార్థులు దేశవ్యాప్తంగా ఆందోళన బాట పట్టారు. దీంతో దేశంలో శాంతి భద్రతలు మరింత క్షీణించాయి. తప్పని సరి పరిస్థితుల్లో ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేశారు. దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా హిందువుల దేవాలయాలు, ఇళ్లపై దాడులు జరిగాయి. ఆ క్రమంలో అందిన కాడికి దోచుకుంటున్నారు. పొరుగు దేశంలో ఇలాంటి ఘటనలు జరగడంపై సద్గురు జగ్గీవాసుదేవ్ స్పందించారు.





## మల్లంపల్లి శ్రీ వివేకానంద పాఠశాలలో బోనాల సెలబ్రేషన్స్

**తెలంగాణ వీణ/ములుగు, ఆగస్టు 7:** బోనాల మాసం సందర్భంగా మల్లంపల్లి వివేకానంద హై స్కూల్ లో అంగరంగ వైభవంగా బోనాల పండుగ జరుపుకున్నారు. పాఠశాలలోనే అన్ని తరగతుల విద్యార్థి విద్యార్థునులు పాఠశాల ఉపాధ్యాయులు అందరూ కలిసి అమ్మవారికి బోనం ఏర్పాటు చేసి డప్పు చప్పుళ్ల తో అమ్మవారికి పాఠశాల ఆవరణంలో అమ్మవారి చిత్రపటం వద్ద బోనాలు అమ్మవారి వద్ద పెట్టి ఆటపాటలతో పోతరాజుల విన్యాసాలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ కొమ్మెర సుధాకర్ రెడ్డి ప్రిన్సిపల్ కోమ్మెర ప్రేమలత రెడ్డి మాట్లాడుతూ అమ్మవార్లకు మొక్కులు సమర్పించుకొని ఈ సీజన్లో ప్రజలకు స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పిల్లలకు ఎలాంటి సీజనల్ వ్యాధులు రాకుండా చూసుకోవాలని అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన పదవీ బాధ్యతలు చేపట్టిన సబ్ రిజిస్టర్‌ను కలసిన ముంజల బిక్షపతి



**తెలంగాణ వీణ/ములుగు జిల్లా, జూలై 07:** ములుగు జిల్లా సబ్ రిజిస్టర్ అధికారిగా ఏం దిలీప్ చంద్ర గోపాల్ బుధవారం పదవి బాధ్యతలు చేపట్టడం జరిగింది అనంతరం ములుగు జిల్లా సబ్ రిజిస్టర్ అధికారి ఎం దిలీప్ చంద్ర గోపాల్ ని ఘనంగా సన్మానించిన డాక్యుమెంట్ రైటర్ ములుగు జిల్లా గౌరవ అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులకు బదిలీ కావడం సహజమని అధికారులు ఉన్నంతకాలం ప్రజలకు సేవ చేసి మంచి పేరు సంపాదించుకోవాలని ముంజల బిక్షపతి అన్నారు ప్రజలకు సేవ చేయాలని ఆయన అన్నారు నూతనంగా వచ్చిన సబ్ రిజిస్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డాక్యుమెంట్ రైటర్ ముంజల బిక్షపతి గౌడ్ ఆయన వెంట ఆదివాసి హక్కుల పోరాట సమితి గిరిజన అభ్యుదయ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు ముద్దబోయిన రవి మరియు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక నాయబ్ నగర్ దర్గా

**- నగర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

**తెలంగాణ వీణ/హనుమకొండ, ఆగస్టు 7 :** మత సామరస్యానికి ప్రతీక నాయబ్ నగర్ దర్గా అని, ఈ దర్గా ఏంతో ప్రాముఖ్యత కలిగియుందని, భక్తులు కోరిన కోరికలు తీర్చే దర్గా ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామంలో నాయబ్ నగర్ దర్గా ఉర్సు ఉత్సవాల్లో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. దర్గా ఉర్సు ఉత్సవాల సందర్భంగా "గంధం" సమర్పించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ.. నాయబ్ నగర్ దర్గా అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కడియం తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, గురువు హాజరత్ యాకూబ్ షా మరియు స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# హెల్త్ క్యాంప్‌లో పాల్గొన్న కార్పొరేటర్ రాజ్యలక్ష్మి



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** వినాయక్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కాన్యం రాజ్యలక్ష్మి బండ చెరువు దగ్గర ఉన్న లాల్వాని కాలనీలో యూ పి హెచ్ సి వారు నిర్వహించిన మెడికల్ క్యాంపులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మలేరియా, డెంగ్యూ జ్వరాలకు మరియు జనరల్ చెకప్ నిర్వహించారు.

# స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ ప్రేమ్ కుమార్



**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని జవహర్ నగర్ కాలని లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ కమిషనర్ రాజు తో కలిసి పాల్గొనడం జరిగింది ఈ సందర్భంగా స్వచ్ఛదనం పచ్చదనం గురించి కాలనీలో జిహెచ్ఎంసి వారు అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి దయానంద్, శానిటరీ సూపర్వైజర్ శ్రీనివాస్, ఎస్ ఫ్ ఏ శ్రీనివాస్ గౌడ్, ఎంటమాలజీ విభాగం వారు నజీర్, గురుభూషన్, బాబు,సత్యనారాయణ, సంపత్ రావు,మల్లేష్, తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి




**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి :** ఎంటమాలజీ ఏఈ వనజ వారి సిబ్బందితో కార్పొరేటర్ రాజ్యలక్ష్మి ఫ్రైడే డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్నారు. దోమ లార్వాను తినే మస్కిటో ఫిష్ అని పిలవబడే గంబుసియా ఫిష్ దోమలను నివారించడానికి బేబీ పాండ్ , బండ చెరువులో కార్పొరేటర్ క్యాన్యం రాజ్యలక్ష్మి నూనె బంతులను వదిలారు. దోమల పెంపుదల కాకుండా చర్యలు చేపట్టిన జిహెచ్ఎంసి ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ఈ కార్యక్రమంలో లల్వాని కాలనీ అధ్యక్షులునరేష్, కాలనీవాసులు గోపాల్, ఉమాకాంత్, ప్రేమ్ , బిజెపి నేతలు ప్రకాష్ ,శ్రీకాంత్,సాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

**తెలంగాణ వీణ/పాపన్నపేట్,ఆగస్టు7:** సమాజంలో ప్రతి ఒక్కరూ సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై శ్రీనివాస్ గౌడ్ అన్నారు.బుధవారం పాపన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సైబర్ క్రైమ్,తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ...సైబర్ క్రైమ్ కు గురైన వెంటనే తక్షణం పోలీసులకు సమాచారం అందించాలన్నారు.సోషల్ మీడియాలో వచ్చే మోసపూరిత లింకులను ఓపెన్ చేయవద్దన్నారు.గుర్తు తెలియని వారికి నగదు బదిలీ చేయవద్దని సూచించారు.డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపరాదని సూచించారు.రోడ్డు భద్రత నియమాలను తప్పకుండా పాటించాలని తెలిపారు.అత్యవసర సమయాల్లో డయల్ 100 కి ఫోన్ చేసి సహాయం పొందాలని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ నర్సింలు, అధ్యాపకులు రమేష్, సంతోష్, పోలీసు సిబ్బంది, తదితరులు ఉన్నారు.




# మొక్కలు నాటిన జీహెచ్ఎంసీ కమిషనర్ ఐఏఎస్ అమరపాలి,డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి..

**తెలంగాణ వీణ/తార్నాక:** ఈరోజు తార్నాక డివిజన్ లోని పలు కాలనీ వాసులతో మరియు విద్యార్థులతో కలిసి ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛతనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా భారీగా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహించి, ప్రజలకు స్వచ్ఛతా మరియు పర్యావరణ పరిరక్షణపై అవగాహన జిహెచ్ఎంసి కమిషనర్ అమరపాలి ఐఏఎస్ మరియు గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి అనంతరం మొక్కలు నాటి, వాటిని పంపిణీ చేసి పచ్చదనం పట్ల వారికి ఉన్న ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సందర్భంగా జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి ఐ ఏ ఎస్ మాట్లాడుతూ ముఖ్యంగా సీజనల్ వ్యాధుల మీద అవగాహన కల్పించారు, ముఖ్యంగా సీనియర్ సిటిజన్స్ లు కూడా ఈ కార్యక్రమం లో పాల్గొనడం తమకు చాలా సంతోషంగా ఉంది అని తెలిపారు, అలాగే తను చిన్ననాటి జ్ఞాపకాలు తార్నాక తో ముడిపడి ఉంది నీ స్పష్టం చేశారు,జిఐఎస్ ద్వారా హైదరాబాద్ సిటీలో ఎక్కడ రోడ్లు ఉన్నాయి ఎక్కడ చెరువులు ఉన్నాయి వాటిని గుర్తించి సమస్యలు పరిష్కరించడానికి దోహదపడుతుందన్నారు. కాలనీలో ప్రతి ఇంటికి ముందు ఒక డిజిటల్ ఎంట్రన్స్ బోర్డు పెడతామనీ తద్వారా కాలనీలో ఉన్న సమస్యలు క్యూ ఆర్ కోడ్ ద్వారా మా దృష్టికి తీసుకురావాలనీ



మేము వెంటనే స్పందించి ఆ సమస్యను పరిష్కరిస్తామన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ పర్యావరణం మనమందరం సంరక్షించాలి అని తెలిపారు, దినం దినానికి చెట్లు తక్కువ అవడం కారణంగా అలాగే కాలుష్యం పెరుగుతునందున వాతావరణం లో మార్పులు కలుగుతుందని స్పష్టం చేశారు, చెట్లు అదనంగా పెంచితే కాలుష్యం లేని వాతావరణం ఉంటుందని అలాగే అందరికీ మంచి ఆరోగ్యం ఉంటుందని తెలిపారు. వస్తున్న డెంగ్యూ వ్యాధులను కూడా దృష్టి పెట్టుకొని మా జిహెచ్ఎంసి అధికారులు ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన



చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు.ప్రజల్లో స్వచ్ఛత మరియు పచ్చదనం పట్ల అవగాహన పెరిగింది అని కమిషనర్ ఆమ్రపాలి మరియు డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ జోనల్ కమీషనర్ రవి కిరణ్ , టీ టీ యు సి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, డిప్యూటీ కమిషనర్ సుభాష్ , హార్టికల్చర్ డైరెక్టర్ శ్రీనివాస్ , రజనీకాంత్, ఈ ఈ అశాలత, కాలనీ ప్రెసిడెంట్లు మోహన్ రావు, జలాందర్ రెడ్డి మరియు పల్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓయూ ఎంబీఏ కాలేజ్ ఓడీన్‌గా ప్రొ. శ్రీరాములు భాధ్యతలు స్వీకరణ

### - ఘనంగా సన్మానించిన సహచర ప్రొఫెసర్లు, సిబ్బంది

**తెలంగాణ వీణ/ఓయూ:** లోటు బడ్జెట్ తో నడుస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి సూచనలు సలహాలతో కూడిన పలు సెమినార్లను నిర్వహిస్తామని ఓయూ ఎంబీఏ కాలేజ్ ప్రిన్సిపల్ డీన్ సీనియర్ ప్రొఫెసర్ శ్రీరాములు పేర్కొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఫ్యాకల్టీ డీన్ గా ప్రిన్సిపల్, హెచ్ ఓ డి గా బాధ్యతలు నిర్వహిస్తున్న సీనియర్ ప్రొ.శ్రీరాములు నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం ఆయన పదవీ బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం ప్రొ. శ్రీరాములు ఓయూ కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ ప్రిన్సిపల్ గా భాధ్యతలను నిర్వహిస్తున్నారు. గతంలో ఆయన కళాశాల వైస్ ప్రిన్సిపల్ గా, పీజీఆర్ఆర్ సీడీఈ జాయింట్ డైరెక్టర్ గా ఓయూ చీఫ్ వార్డెన్ గా, ఓయూ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్(సిడీసీ) డైరెక్టర్, మేనేజ్మెంట్ విభాగంలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ వంటి



భాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు. పదవీబాధ్యతలను స్వీకరించిన అనంతరం కాలేజ్ ఆడిటోరియంలో డీన్ ప్రొ. శ్రీరాములును వివిధ విభాగాలకు చెందిన అధ్యాపకులు, సిబ్బంది, పరిశోధక విద్యార్థులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరాములు మాట్లాడుతూ పరిశోధక విద్యార్థులకు శిక్షణా కార్యక్రమాలు, సదస్సులు, వర్క్ షాప్ లు నిర్వహిస్తామన్నారు. పరిశోధనలను పటిష్ట పరిచేందుకు చర్యలు




తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీన్ ప్రొ. వెంకటయ్య, హెడ్ ప్రొ. సుధ, బీవోఎస్ చైర్మన్ ప్రొ. స్మితా సాంబ్రాని, ప్రొ.వై. జాహంగీర్, డా. విద్యాసాగర్ రావు, డా. సమున్నత, పదవీ విరమణ చేసిన ప్రొఫెసర్లు వి.శేఖర్, ఆర్. నాగేశ్వర్ రావు, సిద్దార్థ విద్యాసంస్థల కరస్పాండెంట్ డా. నాగయ్య, డాక్టర్ ఖయ్యూం ఖాన్, 50 కాలేజీల ప్రిన్సిపాల్స్, 25 కాలేజీల కరస్పాండెంట్స్ తో పాటు పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.

# నాగారం మున్సిపాలిటీ ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా:చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి

**తెలంగాణవీణ/కీసర:** నాగారం మున్సిపాలిటీని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని మున్సిపల్ ఛైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డులో మున్సిపల్ సాధారణ నిధులు రూ. 26 లక్షలతో దయారకుంట వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు చైర్మన్ చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లోని సీసీ రోడ్లు, డ్రైనేజీ, మంచినీరు. వీధిదీపాలు వంటి మౌళిక సదుపాయాలను మెరుగుపర్చేందుకు తగిన చర్యలు తీసకుంటున్నామన్నారు. కార్యక్రమములో కమిషనర్ రాజేందర్ కుమార్, వైస్ ఛైర్మెన్ మల్లేశ యాదవ్, కౌన్సిలర్లు పంగ హరిబాబు, సుర్వి శ్రీనివాస్, అన్నంరాజు సుమిత్ర సురేశ్, బిజ్జ శ్రీనివాస్ గౌడ్, డీఈఈ సుధర్శనం రఘు, సానిటేషన్ ఇన్స్పెక్టర్ రాంరెడ్డి లు పాల్గొన్నారు.

### పరిసరాల పరిశుభ్రత అందరి భాద్యత:




మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్ర రెడ్డి

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలని మున్సిపల్ ఛైర్మన్ చంద్రారెడ్డి కోరారు. స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమంలో భాగంగా 17 వ వార్డులోని సత్యనారాయణ కాలనీలో ఇంకుడు గుంతల నిర్మాణం చేయడం తోపాటు 5,6 వ



వార్డులలో దు పాత్ హెూల్స్ పూరించి. నీరు నిలిచిపోయే ప్రాంతాలను క్లీనింగ్ చేశారు. 9వ వార్డ్ నందు నాలా మరియు స్ట్రం వాటర్ డ్రైన్ లను క్లీనింగ్ చేపటడంత పాటు ప్రభుత్వ పాఠశాలలను పబ్లిక్ హెల్త్ సెంటర్లను శుభ్రపరిచారు. డిస్టిక్ గ్రౌండ్ వాటర్ ఆఫీసర్ స్పెషల్ ఆఫీసర్ రేవతి , మున్సిపల్ కమిష నర్ రాజేంద్ర కుమార్ స్థానిక ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులు పరిశీలన

### - వివిధ శాఖల అధికారులతో సమీక్ష: మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్

**తెలంగాణవీణ/మల్కాజిగిరి:** మల్కాజ్గిరి డివిజన్ లో జరుగుతున్న అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులతో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రావణ్ కుమార్ తెలిపారు. బుధవారం మల్కాజ్గిరి డివిజన్ గీతానగర్ లో దాదాపు 22 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను చెప్పట్టడం జరిగింది.ఈ సందర్బంగా కాలనీ వాసులతో కలిసి పనులను పరిశీలించిన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రవణ్, కమర్షియల్ జోన్ కావడం వల్ల ప్రజలకు ఇబ్బంది లేకుండా త్వరగా, నాణ్యత తో పనులు పూర్తి చేయాలనీ అధికారులకు సూచించారు.అంతకు ముందు మున్సిపల్, ఇరిగేషన్ అధికారులతో కలిసి సఫిలగూడ లేక్ పార్క్ పైన మొక్కలు నాటారు.జిల్లా పరిషత్ పిల్లలకు ఈ సందర్బంగా పర్యావరణం మీద అవగాహనా కల్పించారు. పార్క్



లో నూతనంగా రిపేర్ చేసిన ఓపెన్ జిమ్ పరికరాలను పరిశీలించారు. గౌతంనగర్ కరెంటు కార్యాలయంలో ఏ. డి.ఈ యాదగిరి గారితో భేటీ అయ్యారు..ఈ సందర్బంగా భగతసింగ్ నగర్, బాలసరస్వతి నగర్, ఐ. ఎన్ నగర్ , ఆనందబాగ్ లో నూతన కరెంట్ పొల్స్ వెయ్యాలని, ప్రమాదకరంగా వున్న చోట యంగులర్స్ ఏర్పాటు చెయ్యాలని కోరగా, వెంటనే చేస్తామని ఏ. డి.ఈ హామీ ఇచ్చారు.తదుపరి వాటరవర్క్స్ జనరల్ మేనేజర్ అశోక్, వాజపేయినగర్ మేనేజర్ నవీన్, చాణక్యపురి మేనేజర్ నవీన్ లతో భేటీ అయ్యారు .నూతన పైప్ లైన్స్ పనుల పైన సమీక్ష నిర్వహించారు.ఈ కార్యక్రమం లో డి సి రాజు, డి ఈ మహేష్, ఏ ఈ దీపక్, వర్క్ ఇన్స్పెక్టర్ రమేష్, ఇరిగేషన్ ఏ ఈ స్వాతి, జిల్లా పరిషద్ నేరెడ్ మేట్ హెడ్ మాస్టర్ గోపాల్ సార్, సంతోష్, వెంకట్, జె ఎన్ పాయింట్ వెంకటేష్ గౌడ, గుండా నరేందర్, మనోజ్ యాదవ్, ప్రవీణ్ యాదవ్‌లు పాల్గొన్నారు.



# వాయనాడ్ ప్రకృతి విధ్వంసాన్ని జాతీయ విపత్తుగా ప్రకటించాలి

**- సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్**

**తెలంగాణ వీణ/ఓయూ:** వాయినాడు వరదలను జాతీయ విపత్తుగా ప్రకటించాలని, అదేవిధంగా ప్రజలంతా విరివిగా విరాళాలు ఇచ్చి వాయినాడు వరద బాధితులకు అండగా నిలవాలని సిపిఐ సికింద్రాబాద్ కార్యదర్శి కాంపల్లి శ్రీనివాస్ కోరారు. వాయినాడు వరద బాధితులకు అండగా సిపిఐ ఆధ్వర్యంలో చిలకలగూడలో గాంధీ విగ్రహం నుండి విరాళాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..వరదలు మరియు కొండచరియలు విరిగిపడి సమస్తం కోల్పోయిన వాయనాడ్ బాధితుల కోసం హృదయం ఉన్న ప్రతి ఒక్కరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని. అదేవిధంగా వాయనాడ్ ప్రకృతి విధ్వంసాన్ని జాతీయ విపత్తుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలని అయన డిమాండ్ చేసారు. కేరళ రాష్ట్రం వాయనాడ్ లో కొండచరియలు విరిగిపడటంతోపాటు ఘోరమైన ప్రకృతి బీభత్సం కారణంగా 27 మంది అమాయక పిల్లలు మరియు 76 మంది మహిళలతో సహా 296 మంది ప్రాణాలను



కోల్పోయారని, చాలామంది జాడలేకుండాపోయిందని, తమ ఇళ్ళ కొట్టుకుపోవడమే కాకుండా ప్రజలు జీవనోపాధిని కూడా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ విపత్తులో నష్టపోయిన వారికి అవసరమైన సహాయాన్ని అందించడంలో మోదీ ప్రభుత్వం పుర్తిగా విఫలమైందని విమర్శించారు. వాయనాడ్ లో సిపిఐ శ్రేణులు రాత్రిపగలు లెక్కచేయక సహాయక చర్యల్లో పాల్గొంటూ బట్టలు, ఆహారం, ఔషదాలు అందిస్తున్నారని తెలిపారు. ప్రకృతి



విపత్తుతో తలక్రిందులైన వాయనాడ్ ప్రజలను తక్షణం ఆదుకోవలసిన అవసరం ఉందని, తమ జీవితాలను పునర్నిర్మించుకోవాడానికి ప్రజలు అవసరమైన సహాయాన్ని అందించాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు కొమురెల్లి బాబు, సోమయ్య, గౌరీ నాగరాజ్, శ్రీహరి, గువ్వల మల్లేష్, రవి, యాకయ్య, సయ్యద్ గౌస్, హుస్సేన్, రవికాంత్,లెనిన్, అశ్విన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉస్మానియా యూనివర్సిటీకి కొత్త వీసీ నియామకం తర్వాతనే టెండర్లు నిర్వహించాలి

**- పాత టెండర్ల కమిటీ ని రద్దు చేసి కొత్త కమిటీ వేయాలి - టెండర్లను నాన్ లోకల్ ఎజెన్సీల కు వ్యక్తులకు కాకుండా అర్హులైన స్థానికులకే కేటాయించాలి - ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మెన్ కొత్తపల్లి తిరుపతి డిమాండ్**

**తెలంగాణ వీణ/ఓయూ:** ఉస్మానియా యూనివర్సిటీలో టెండర్ల ద్వారా వివిధ పనులు హౌస్ కీపింగ్, ఔట్ సోర్సింగ్, సెక్యూరిటీ విభాగాలలో పనులు చేపట్టేందుకు యూనివర్సిటీ పలు ఎజెన్సీలకు టెండర్లను నిర్వహించి వారికి పనులను అప్పజెప్పుతారు. కానీ ఈ టెండర్ విధానంలోనే అసలు లోపాలునున్నాయి. ముఖ్యంగా యూనివర్సిటీ లో చేపట్టే టెండర్లు అన్ని విధాలుగా అర్హతలు కలిగిన స్థానిక అభ్యర్థులను, ఎజెన్సీలను కాదని యూనివర్సిటీ ఉన్నతాధికారులు కొందరు కమీషన్ల కు కక్కుర్తి పడి నాన్ లోకల్ ఎజెన్సీలకు అభ్యర్థులకు టెండర్లను కేటాయిస్తున్నారు. ఇప్పుడున్న ఈ కమిటీలో బిఆరెస్ పార్టీకి అనుకూలమైన వారు ఉన్నారు. అందువలన ఈ కమిటీని రద్దు చేసి కొత్త కమిటీ వేయాలి.



ఇదంతా యూనివర్సిటీ కి కొత్త వీసీ వచ్చిన తర్వాతనే ఈ ప్రక్రియ మొత్తం చేపట్టాలి. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఏజెన్సీ లు మరియు వ్యక్తులను యూనివర్సిటీ యాజమాన్యం అడుగడుగునా అవమానాలకు గురిచేస్తోంది. ఇప్పటికైనా యూనివర్సిటీ వైఖరిలో మార్పు రావాలని స్థానికులకే అవకాశాలు దక్కేలా చూడాలని ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ చైర్మన్ కొత్తపల్లి తిరుపతి యూనివర్సిటీ అధికారులను కోరారు. ప్రస్తుతం ఈ విబాగాలలో పని చేస్తున్న టెండర్ ఏజెన్సీలు అన్నీ కూడా వారి ఆధ్వర్యంలో పని చేసే కార్మికులకు ఏమి జరిగిన కనీసం వారి బాగోగులను కూడా పట్టించుకోకపోవడం లేదని సమయానికి కార్మికుల కు సరిగా జీతాలు కూడా చెల్లించడం లేదనే ఆరోపలు కూడా ఉన్నాయి అని అన్నారు. అందువలన ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ గా డిమాండ్ చేసేదేమంటే 1 కొత్త వీసీ నియామకం తర్వాతనే టెండర్ల ను నిర్వహించాలి 2 యూనివర్సిటీ పాత టెండర్ల కమిటీ ని వెంటనే రద్దు చేయాలి. 3 టెండర్ల నిర్వహణకు కొత్త కమిటీ వేయాలి 4 నాన్ లోకల్ ఏజెన్సీ లు వ్యక్తులకు కాకుండా అర్హులైన స్థానిక ఏజెన్సీ లు మరియు వ్యక్తులకే టెండర్ల ను కేటాయించాలి. 5 టెండర్ల ను పారదర్శకంగా నిర్వహించాలిఈ కార్యక్రమంలో రమేష్, శ్రీనివాస్, శివ, లక్ష్మణ్, జోష్, కమలాకర్, రాజు, ప్రశాంత్, మహేష్, అంజి, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దొంగతనం నెపంతో దళిత మహిళపై పోలీసుల థర్డ్ డిగ్రీ హేమమైన చర్య



**- డిజెఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్**

**- పోలీసుల దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నాం**

**తెలంగాణ వీణ/నాచారం:** షాద్ నగర్ పోలీస్ స్టేషన్ లో దళిత మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీని ప్రయోగించడం హేమమైన చర్య అని, ఈ ఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నామని దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్ ఆరోపించారు. ఈ మేరకు ఆయన నాచారం 6వ డివిజన్ పరిధిలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మహిళ అని చూడకుండా స్టేషన్ కు తీసుకెల్లి ఆమె బట్టలు విప్పి ఆమె కొడుకు సమక్షంలో విచక్షణ రహితంగా పోలీసు అధికారి కొట్టడం ఏమిటి అని ప్రశ్నించారు. దొంగతనం కేసులో అరెస్టు చేసి విచారణ చేపట్టాల్సిన పోలీసులు కనీసం మహిళ అని కూడా చూడకుండా అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్ లోనే ఉంచి థర్డ్ డిగ్రీ ప్రయోగించడం దారుణమని డిజెఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్ తెలిపారు. ఎస్సీలే తనను గెలిపించారని డిప్యూటీ సీఎం పదవి వరకు ఎదిగనని చెప్పుకునే తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఈ విషయంలో వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు.. ఒక మహిళను అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్లోనే ఉంచి ఇష్టం వచ్చినట్టు కొట్టడంతో పాటు చిత్రహింసలకు గురి చేసిన డిప్యూటీ స్పీకర్ స్పందించకపోవడం విచారకరమని నైతిక బాధ్యత వహించి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.. షాద్ గర్ అంబేద్కర్ కాలనీలో నివాసం ఉంటున్న బాధిత మహిళా సునీత ఆమె కుమారుడిని 18 ఏండ్లు తన కండ్ల ముందే దారుణంగా కొట్టారని వాపోయిందన్నారు.. ఘటనకు పాల్పడిన పోలీసులను తక్షణమే సస్పెండ్ చేసి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డప్పటినుంచి దళితులపై దాడులు హత్యలు అత్యాచారాలు జరుగుతున్నాయి అన్నారు..ప్రభుత్వాలు మారినా దళితుల స్థితిగతులు మారటం లేదన్నారు.. అశ్వరావుపేట దళిత ఎస్ఐ ఆత్మహత్య మరవకముందే షాద్నగర్లో మరో ఘటన చోటు చూసుకోవడం దారుణమని విమర్శించారు.. ఇకనైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి ఇలాంటి ఘటనలు జరగకుండా చొరవ తీసుకోవాలని చెప్పి దళిత జన సమితి రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు బొజ్జ రమేష్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ఇంచార్జ్ సయ్యద్ మాజిద్, ఇప్పల కుమార్, గంధం కళ్యాణ్, పరమేశ్వర్ సంజయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## బూర మల్లేష్ ఎన్నికల ప్రచారం



**తెలంగాణా వీణ/హైదారాబాద్:** తెలంగాణా రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్ష పదవికి ఈ నెల 18న ఎన్నికలు జరుగనున్నాయి. ఇద్దరు అభ్యర్థులు పోటీలో ఉండగా సిద్ధిపేట కు చెందిన రాష్ట్ర కన్వీనర్ బూర మల్లేష్ ప్రచారం జోరుగా సాగుతోంది.ఎక్కడికి వెళ్ళినా పద్మశాలి కుల సంఘాలు స్పంచింది ఆయనను శాలువాతో సన్మానం చేసి తప్పకుండా గెలిపిస్థామని హామీలు ఇస్తున్నారు.బుధవారం కాప్రా.మార్కండేయ నగర్.ఈ సి ఎల్.దమ్మాయి గూడ ప్రాంతాల్లో బూర మల్లేశం కు మంచి స్పందన లభించింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి ల ఆత్మ గౌరవం కాపాడేందుకు ఎన లేని సేవలందిస్తా మని,పద్మశలీల కోసం హైదరాబాద్ లో భవనాన్ని నిర్మించే ఏర్పాట్లు చేస్తామని,తమను గెలిపిస్తే నిరుద్యోగ సమస్య.ఉపాధి కలించే ఏర్పాట్లు కూడా చేస్తామని హామీ ఇచ్చారు.మేడ్చల్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు వనమాలి శంకర్.సంఘా సభ్యులు పురుషోత్తం.చంద్ర శేఖర్ రెడ్డి.బొద్దుల బాపూజీ.గోవింద్.రాజేష్.తది తరులు పాల్గొన్నారు.

## యాదద్రీషుని హుండీ ఆదాయం రెండు కోట్లు దాటింది..







**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో హుండీ లెక్కింపు .. చైర్మన్ నరసింహమూర్తి,ఈ ఓ భాస్కరావు సమక్షంలో హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు లెక్కింపు జరిగింది. మొత్తం స్వామివారి హుండీ ఆదాయం 2,66,68,787-00 రెండు కోట్ల అరవై ఆరు లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే,మిశ్రమ బంగారము 87 ఎనబై ఏడు గ్రాములు, మిశ్రమవెండి 3-300 మూడు కిలోలు మూడు వందల గ్రాములు ఉంది.ఈ హుండీ ఆదాయం మొత్తం దేవస్థానం ఖజానాలు జమ చేస్తారని ఈవో భాస్కర్ రావు అన్నారు.హుండీ లెక్కింపు సిసి కెమెరా పర్యవేక్షణలో జరిగిందని తెలిపారు. ఉండి లెక్కింపులో దేవస్థాన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## నాచారం డివిజన్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**తెలంగాణ వీణ/నాచారం:** నాచారం డివిజన్ చెందిన పలువురి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదల ఇండ్లలో వెలుగులు నింపుతుందన్నారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో నాచారం బీఆర్ఎస్ నాయకులు విఠల్ యాదవ్,మేకల ముత్యంరెడ్డి, భూపాల్ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, కర్ణ తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చుదాం..
జనరల్
NEWS
గురువారం 08 ఆగస్టు 2024

## ఘనంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు





**తెలంగాణ వీణ/నాచారం:** ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు, మేడ్చల్ అర్బన్ జిల్లా అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్ జన్మదిన వేడుకలు వారి నివాసం వద్ద ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడు కకు విచ్చేసి వారికి శుభాకాంక్షలు తెలిపిన బిజెపి నాయకులు, కాలనీల అధ్యక్షులు.రాజకీయాలకు అతీతంగా వవిచ్చేసిన ప్రముఖులు, ఆత్మీయులు, స్థానికులు, కాలనీ వాసులు, యువత మహిళలు గోపాల్ గౌడ్ కి శుభాకాంక్షలు తెలిపారు.

## నారాయణ పాఠశాలలో ఘనంగా క్యాబినెట్ ఇన్స్టాలేషన్....



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** విద్యార్థులు విద్యతో పాటు తమ బాధ్యతను తెలుసుకొని మంచి ప్రవర్తనతో నడుచుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ప్రిన్సిపల్ పద్మలత తెలిపారు..బుధవారం మల్కాజ్గిరి నారాయణ ఈ టెక్నో పాఠశాలలో క్యాబినెట్ ఇన్స్టాలేషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏ ఏజీఎం పురుషోత్తం రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ఉన్నతి కోసం విద్యార్థులను తరగతి వారీగా హెడ్ బాయ్, హెడ్ గర్ల్, డిప్యూటీ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ అని ఎన్నుకొని వారిచే ప్రమాణం చేయించారు.విద్యార్థులకు ఓటింగ్ విధానాన్ని వివరించారు. అనంతరం విద్యార్థులకు మెడల్స్, బ్యాడ్జీలు అందజేశారు. విద్యార్థుల మధ్య పోటీ ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరిఎస్సై శ్రీనివాస్,కిరణ్ బాబు, ఎస్ బి డి జోన్ హై స్కూల్ కోఆర్డినేటర్ జోగి రెడ్డి, రీజనల్ హెడ్ స్టాప్ స్కిల్ టీం, సిహెచ్. నరేష్ ఏవో, రాందేవ్ పి ఈ టి, వంశి కరాటే మాస్టర్ , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలి: ఏఎస్ఐ సత్యనారాయణ



**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని నేరేడ్మెట్ ఏఎస్ఐ సత్యనారాయణతెలిపారు బుధవారం .వినాయక్ నగర్ డివిజన్ కాకతీయ నగర్ లోని లిటిల్ పెరల్స్ హైస్కూల్ నేరేడ్ మెట్ పోలీసులు ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్, యాంటీ డ్రగ్స్ పై విద్యార్థులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ సత్యనారాయణ మాట్లాడుతూ గంజాయి, డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ కు అలవాటు పడి మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని, ఏదైనా అనుమానం వస్తే పోలీసులు దృష్టికి తీసుకురావాలని విద్యార్థులకు తెలిపారు డ్రగ్స్ పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించినప్పుడే ఉన్నత శిఖరాల అధిరోహిస్తారన్నారు..ఈ కార్యక్రమంలో హెచ్ సి రామస్వామి, నరేందర్, లిటిల్ పాల్స్ స్కూల్ ప్రిన్సిపాల్ మహమ్మద్ కాజా గౌసుద్దీన్, స్కూల్ టీచర్స్ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి సిల్క్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో మరియు యాదగిరిగుట్ట పట్టణ పద్మశాలి సంఘం మరియు అఖిలభారత పద్మశాలి అన్న సత్రం యాదగిరిగుట్ట వారి ఆధ్వర్యంలో జాతీయ చేనేత దినోత్సవం ఘనంగా నిర్వర్తించారు ఇట్టి కార్యక్రమానికి చేనేత సహకార సంఘం అధ్యక్షులు నార నరేందర్ కార్యదర్శి మెరుగు కిష్టయ్య చేనేత సమస్యల మీద త్రిఫ్ట్ ఫండ్ స్కీం మరియు యారన్ సబ్సిడీ సబ్సిడీ స్కీమ్ మరియు చేనేత కళాకారులకు హౌస్ కం వర్క్ షెడ్ స్కీం మరియు హెల్త్ స్కీమ్ నేతన్న బీమా స్కీమ్ మరియు చేనేత సంఘంలో నిలువ ఉన్న వస్త్రాలను కొనుగోలు చేయుటకు ప్రభుత్వానికి విన్నవించుకోవడంలో భాగంగా స్థానిక విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కి చేనేత కళా కారులం మరియు పద్మశాలి కులస్తులం అందరం కలిసి ఎమ్మెల్యే కి మెమరాండనా ఇవ్వడం జరిగినది మరియు స్థానిక ఎమ్మార్వో కి పైన తెలిపిన సమస్యల పైన మెమొండనా ఇచ్చారు ఇట్టి కార్యక్రమాన్ని యాదగిరిగుట్ట అఖిలభారత పద్మశాలి అన్న సత్రం కార్యనిర్వహక అధ్యక్షులు దీకొండ జోగయ్య ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ కోశాధికారి బడుగు మల్లేశం సత్ర








కమిటీ హాల్లో జరిగిన చేనేత మహిళా చేనేత వృత్తిపైన

ఉన్నవారందరినీ శాలువాలతో సన్మానించారు స్థానిక పట్టణ అధ్యక్షులు ఎర్రగుంట వెంకటేష్ మరియు కోశాధికారి మెరుగు మధుసూదన్ మాట్లాడుతూ మన చేనేత వస్త్రాలను వారానికి ఒకసారి మనమందరము తప్పనిసరిగా ధరించవలెనని ప్రతి గ్రామములోనూ ధరించవలెనని ప్రతి గ్రామములో ప్రతి ఒక్కరూ నిర్ణయించుకోవాలని తెలియజేశారు దీనివలన చేనేత కళాకారులందరికి పని కల్పించినట్టు ఉంటదని చెప్పారు ఈ కార్యక్రమాన్ని సంఘం మేనేజర్ గంజి సూర్యనారాయణ మాట్లాడుతూ సమస్యలన్నింటికీ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియజేసి వాటి సమస్యలపై పరిష్కారం కొరకు కృషి చేస్తానని మాట్లాడినారు ఈ కార్యక్రమంలో చేనేత కళాకారులు పులగం కైలాసం అంకం నరసింహ గుజ్జ బలరాం ఎక్కడ దేవి నరహరి ఎర్రగుంట శేఖర్ భోగపురుషోత్తం పులగం చక్రపాణి ,బొమ్మ సూర్యనారాయణ బొగ పురుషోత్తం,గుజ్జనిర్మల, రచ్చ లక్ష్మీబాయి, ,ఎక్కలాదేవి భాస్కర, బొమ్మ బాగ్యమ్మ, లత , లక్ష్మీ ,అనిత , ఉమ , లెనిన్, కృష్ణ,తదితరులు పద్మశాలీలు అధికంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు.

# నేతన్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుందని,వారి సమస్యలను పరిష్కస్తుంది

### - ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకొని రాయగిరి క్రాస్ నుండి జిల్లా కలెక్టరు కార్యాలయం వరకు చేనేత కార్మికుల భారీ ర్యాలీని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే లతో కలిసి ప్రారంభించారు.కార్యక్రమంలో చేనేత రంగంలో విశేష కృషి చేసిన నేతన్నలకు సన్మానం చేయడం జరిగింది.కార్యక్రమంలో నేతన్నకు చేయూత, నేతన్న బీమా చెక్కులను అందించారు. తొలుత జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చేనేత కళను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమీషనర్ రాజేష్ చంద్ర, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, జిల్లా చేనేత జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టరు కామిల్ అహ్మద్, చేనేత శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ చేనేత కార్మికులకు



రాష్ట్ర ప్రభుత్వం అండగా వుంటుందని, వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు.1905 లో విదేశీ వస్త్రం వద్దు స్వదేశీ వస్త్రం ముద్దు అని ఉద్యమం చేపట్టడం జరిగిందని, 2015 ఆగష్టు 7 నుండి జాతీయ చేనేత దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. అగ్గిపెట్టెలో పట్టే చీరలు నేసిన నేతన్నలు పస్తులుండకూడదని అన్నారు. బతుకమ్మ చీరల బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. నేతన్నలకు సబ్సిడీలతో పాటు అన్ని విధాలుగా ఇన్సూరెన్స్ కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, బయట రాష్ట్రాల మాదిరిగా నేతన్నలకు లబ్దిచేకూర్చేలా చేస్తామని, జి.ఎస్.టి. తగ్గించేలా కృషి చేస్తామని, నేతన్నల సమస్యలను, డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తెచ్చి వారి ఆర్థిక సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు.

## యాదగిరిగుట్ట పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** పట్టణంలో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య చేసిన శంకుస్థాపనల వివరాలు 38 కోట్ల 60 లక్షలతో అమృత్ 2.0(2. ఓ)పథకం కింద యాదగిరిగుట్ట పట్టణమంతా నూతన వాటర్ పైప్ లైన్ 3 వాటర్ ట్యాంకులు,,3 స్మశాన వాటిక లకు 56 లక్షలతో శంకుస్థాపనలు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోనీ 7వార్డు,,గుండ్లపల్లి గ్రామ స్మశాన వాటిక ప్రహరీ గోడ బోర్ వేయించుట టాయిలెట్స్ నిర్మించుట ఆర్చి గేటు నిర్ణించుటకు శంకుస్థాపన మరియు 8వార్డు వాటర్ ట్యాంక్ నిర్మాణం చేయుటకు శంకుస్థాపన మరియు 12 వ వార్డు లో స్మశాన వాటికకు గోడ నిర్మించుట దింపుడు గల్లాలు



నిర్మించుటకు శంకుస్థాపన 4 వార్డు మరియు 11 వార్డులో గల అంగడిలో వాటర్ ట్యాంకుకు శంకుస్థాపన రెండో వార్డ్ మూడో వార్డు లోపల స్మశాన వాటికలో ప్రహరీ గోడ నిర్మాణం దింపుడు గల్లాలు నిర్మాణానికి శంకుస్థాపన చేయుట ఎనిమిదో వార్డు అంగన్వాడి సెంటర్ కు శంకుస్థాపన చేయుట గౌరవ ఆలేరు MLA. ప్రభుత్వ విప్, బీర్ల ఐలన్న మరియు యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్పర్సన్ ఎరుకల సుధాహేమెందర్ గౌడ్ చే శంకుస్థాపనలు చేయడం జరిగింది ఈకార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ వైస్ చైర్మన్ మెడబోయిన కాటమరాజు యాదవ్ 1వార్డ్ కౌన్సిలర్ గౌలికర్ అరుణ రాజేష్ 3వార్డు కౌన్సిలర్ బూడిద సురేందర్ 4 వార్డ్ కౌన్సిలర్ సీసా విజయలక్ష్మి కృష్ణ గౌడ్ 5వార్డ్ కౌన్సిలర్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ 6 వార్డు కౌన్సిలర్ బిట్టు సరోజహరిష్ 8వ వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ 11వ వార్డు కౌన్సిలర్ తల్లపల్లి నాగరాజు 12వ వార్డు కౌన్సిలర్ బబ్బురి మౌనిక శ్రీధర్ గౌడ్ కోఆప్షన్ సభ్యులు పరబోయిన పెంటయ్య యాదవ్ సయ్యద్ బాబా sc ee DE ae మండలాధ్యక్షులు పట్టణ అధ్యక్షులు మండల నాయకులు పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పలు అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య శంకుస్థాపనలు

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పర్యటించారు.ఈ సందర్భంగా పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు..యాదగిరిగుట్ట పట్టణంలోని అంగడి బజార్, నల్లాల బావి,అమృత్ ohsr వాటర్ ట్యాంక్ ల నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత యాదగిరిపల్లి, గుండ్లపల్లి,గణేష్ నగర్,లో సన్మాన వాటికాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.




G9 TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL




# వినేశ్ ఫొగాట్‌పై అనర్హత వేటు

**- భారత రెజ్లర్‌కు చేజారిన పతకం**

**- అనర్హతపై ఫొగాట్ కు బాసటగా నిలిచిన ప్రధాని**



పారిస్ ఒలింపిక్స్‌లో రెజ్లింగ్ ఫైనల్‌కు చేరిన భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురయ్యారు. మహిళల ఫ్రీస్టయిల్ 50 కేజీల విభాగంలో ఫైనల్‌కు చేరిన వినేశ్ ఫొగాట్, అధిక బరువు కారణంగా ఫైనల్ పోటీకి అనర్హురాలిగా ప్రకటించారని ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ వెల్లడించింది. వినేశ్, మహిళల రెజ్లింగ్ ఫ్రీస్టయిల్ 50 కేజీల విభాగంలో పోటీపడుతున్నారు. ఈ వెయిట్ కేటగిరీలో ఉండాల్సిన బరువు కన్నా వినేశ్ 100 గ్రాములు అధిక బరువు ఉన్నట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ తెలిపింది. మంగళవారం రాత్రి జరిగిన సెమీస్‌లో గెలిచిన వినేశ్ ఫైనల్స్‌కు చేరారు. వినేశ్ అనర్హతకు గురవ్వడంతో ఈ ఈవెంట్‌లో స్వర్ణం లేదా రజతం సాధించాలన్న భారత ఆశలకు గండిపడింది.

రెజ్లింగ్ 50 కేజీ విభాగంలో వినేశ్ ఫొగాట్ అనర్హతకు గురవ్వడం విచారంగా ఉందని భారత ఒలింపిక్ సంఘం ట్వీట్ చేసింది. రాత్రంతా టీమ్ మొత్తం కృషి చేసినప్పటికీ, ఆమె ఉదయానికి 50 కేజీల కంటే కొన్ని గ్రాములు ఎక్కువ బరువు తూగారని పేర్కొంది. ప్రస్తుతానికి ఏమీ చెప్పలేమని, వినేశ్ ప్రైవసీని అందరూ గౌరవించాలని విజ్ఞప్తి చేసింది. రెజ్లర్ బజరంగ్ పునియా బుధవారం ఉదయం బీబీసీ ప్రతినిధి అభినవ్ గోయల్‌తో మాట్లాడుతూ, వినేశ్ ఫొగాట్ బరువు గురించి ఆందోళన వ్యక్తం చేశారు. "ఏ ప్లేయర్ కూడా ముందుగా సంబరాలు చేసుకోరు. ముందుగా బరువు తగ్గించుకోవాలి. 50 కేజీల లోపు బరువు తగ్గడం చాలా కష్టం. అబ్బాయిలు త్వరగా బరువు తగ్గుతారు. అబ్బాయిలకు ఎక్కువగా చెమటలు పడతాయి. బరువు తగ్గడం అమ్మాయిలకు చాలా కష్టం. బరువును 50 కేజీల కంటే తక్కువకు తీసుకురావడానికి వారు చాలా కష్టపడాలి" అని పునియా అన్నారు. "గత ఆరు నెలలుగా నిరంతరం ఆమె బరువు తగ్గడానికి కష్టపడుతున్నారు. నీళ్లు, ఒకట్రెండు రోటీలు మాత్రమే తింటున్నారు. బరువు తగ్గడం చాలా కష్టం" అని పునియా చెప్పారు.వినేశ్ ఫొగాట్ అక్కడివరకు చేరడమే మాకు పతకంతో సమానం అని బజ్‌రంగ్ పునియా అన్నారు. వినేశ్ అనర్హతపై భారత ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. "వినేశ్, మీరు చాంపియన్‌లకే చాంపియన్" అంటూ ఆయన 'ఎక్స్' (ట్విటర్)లో పేర్కొన్నారు. "మీరు భారత్‌కు గర్వకారణం. దేశంలోని ప్రతీ ఒక్కరికీ స్ఫూర్తి. ఈరోజు ఎదురైన ఎదురుదెబ్బ ఎంతో బాధాకరం. ఇప్పుడు నేను అనుభవిస్తున్న బాధను మాటల్లో చెప్పలేకపోతున్నా. అదే సమయంలో మీరు సవాళ్లకు ఎదురొడ్డి నిలుస్తారని నాకు బాగా తెలుసు. మీ స్వభావమే అది. మీరు మళ్లీ పుంజుకుంటారని నా విశ్వాసం. మేమంతా నీ వెంటే ఉన్నాం" అని పేర్కొన్నారు. వినేశ్ అనర్హతపై భారత ఒలింపిక్ సంఘం (ఐఓసీ) అధ్యక్షురాలు పీటీ ఉషతో మాట్లాడిన ప్రధాని మోదీ, ఆమె నుంచి ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకున్నారని వార్తాసంస్థ ఏఎన్ఐ తెలిపింది. ఈ వ్యవహారంలో ప్రస్తుతం భారత్ ముందున్న అవకాశాలేంటో ఆమెను అడిగి తెలుసుకున్నట్లు చెప్పింది. వినేశ్‌కు సహాయం చేసేందుకు అందుబాటులో ఉన్న అన్ని మార్గాలను అన్వేషించాలని ఉషను ఆయన కోరారు. ఒకవేళ వినేశ్‌కు ప్రయోజనం కలుగుతుందని భావిస్తే, అనర్హతకు సంబంధించి బలంగా నిరసనను వ్యక్తం చేయాలని పీటీ ఉషను మోదీ కోరినట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ ఏఎన్ఐ తెలిపింది.

## నీరజ్ చోప్రా స్వర్ణం గెలిస్తే అభిమానికి 1,00,089 బహుమతిగా ఇస్తా..

**- రిషబ్ పంత్ సంచలన ప్రకటన**



భారత గోల్డెన్ బాయ్ నీరజ్ చోప్రా మంగళవారం పారిస్ ఒలింపిక్స్‌లో తన ఈవెంట్‌ను ఘనంగా ప్రారంభించాడు. క్వాలిఫికేషన్ రౌండ్‌లో టోక్యో ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా 89.34 మీటర్లు జావెలిన్ విసిరి ఫైనల్‌కు చేరాడు. ఈ సీజన్‌లో అతని అత్యుత్తమ త్రో ఇదే. దీనిపై భారత క్రికెట్ జట్టు స్టార్ వికెట్ కీపర్, బ్యాట్స్‌మెన్ రిషబ్ పంత్ ఓ పెద్ద ప్రకటన చేశాడు. భారత జట్టు స్టార్ క్రికెటర్ రిషబ్ పంత్ సంచలన ప్రకటన చేశాడు. ఫైనల్‌లో నీరజ్ చోప్రా భారత్‌కు బంగారు పతకాన్ని గెలిస్తే.. ఓ లక్కీ అభిమానికి 1,00,089 రూపాయల మొత్తాన్ని బహుమతిగా ఇస్తానని ప్రకటించాడు. అలాగే 10 విమానం టికెట్లు ఇస్తానని ట్వీట్‌లో రాశాడు. మ్యాచ్ అనంతరం అధికారిక బ్రాడ్‌కాస్టర్‌తో మాట్లాడిన నీరజ్.. నాతో ఎప్పటికీ ఈ చొరవ ఉంటుంది. రాబోయే తరానికి స్ఫూర్తి లభిస్తుంది.. నాకు ఇంతకంటే పెద్ద గోల్ ఏమీ లేదని భావిస్తున్నాను. నీరజ్ చేయగలిగితే.. మనం కూడా చేయగలం అని నమ్ముతారు. ఎందుకంటే నేను కూడా ఓ సాధారణ కుటుంబం నుండి వచ్చాను. నేను పారిస్‌కు వచ్చిన పని పూర్తిచేస్తానని వ్యాఖ్యానించాడు.


# సీనియర్ ఆటగాడిని నెత్తిన పెట్టుకున్నారు

**- కేఎల్ రాహుల్ పై మాజీ క్రికెటర్లు విమర్శలు**

శ్రీలంకతో టి20 సిరీస్ గెలిచిన టీమ్ ఇండియా.. ప్రస్తుతం వన్డే సిరీస్ ఆడుతోంది. తొలి వన్డే టై అయింది. రెండవ వన్డే లో ఓటమిపాలైంది. దీంతో భారత్ చేతిలో నుంచి సిరీస్ తప్పిపోయే ప్రమాదం పొంచి ఉంది. ఈ నేపథ్యంలో బుధవారం జరిగే మూడో మ్యాచ్ లో టీమిండియా కచ్చితంగా గెలవాల్సిన అవసరం ఉంది. గెలిస్తేనే రోహిత్ సేనకు పరువు దక్కుతుంది. లేకుంటే శ్రీలంక టి20 సిరీస్ లో ఎదురైన ఓటమికి బదులు తీర్చుకున్నట్టవుతుంది. అయితే ఈ మ్యాచ్లో టీమిండియా గెలవాలి అంటే కీలకమైన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ముఖ్యంగా జట్టుకు భారమైన ఆటగాళ్లను దూరం పెట్టాల్సి ఉంది. ఈ మ్యాచ్లో టీమిండియా గెలవాల్సిన అవసరం ఉంది కాబట్టి.. కచ్చితంగా జట్టులో కీలక ఆటగాడు కేఎల్ రాహుల్ కు ఉద్వాసన పలకాల్సిందేనని సీనియర్ ఆటగాళ్లు అంటున్నారు. కేఎల్ రాహుల్ రెండవ వన్డేలో 0 పరుగులకే అవుట్ అయ్యాడు. అభిమానుల ఆశలు నిరాశ చేస్తూ పెవిలియన్ చేరుకున్నాడు. దీంతో ఆ మ్యాచ్లో భారత్ ఓడిపోవాల్సి వచ్చింది. వాస్తవానికి రాహుల్ కనుక మెరుగైన ఇన్నింగ్స్ ఆడి ఉంటే భారత జట్టు పరిస్థితి మరో విధంగా ఉండేది. కేఎల్ రాహుల్ మొదటి వన్డేలో 31 రన్స్ చేశాడు. రెండవ వన్డేలో గోల్డెన్ డక్ గా వెనుతిరిగాడు. వాస్తవానికి రాహుల్ చాలా కాలం తర్వాత జట్టులోకి పునరాగమనం చేశాడు. ఐపీఎల్ లో ఆశించినంత స్థాయిలో అతడు ప్రదర్శన చేయలేకపోయాడు. దీంతో అతనికి టి20 వరల్డ్ కప్ లో అవకాశం లభించలేదు. శ్రీలంకతో జరిగిన టి20 సిరీస్ కి అతనికి ఎంట్రీ దొరకలేదు. వన్డే సిరీస్ లో మాత్రం అతడికి అవకాశం లభించింది. మొదటి వన్డేలో 31 రన్స్ చేసిన అతడు, రెండవ వన్డేలో 0 పరుగులు చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. అయితే అతడిని మూడవ వన్డే నుంచి తప్పించాలని సీనియర్ క్రికెటర్లు అంటున్నారు. శివం దుబే కూడా రెండవ వన్డేలో సున్నా పరుగులకే అవుట్ కావడంతో.. అతడి స్థానంలో రియాన్ పరాగ్ ను తీసుకుంటున్నారని వార్తలు వస్తున్నాయి. అతడు స్పిన్ బౌలింగ్ లో తడబడుతున్నాడు. మెరుగ్గా బ్యాటింగ్ చేయలేకపోతున్నాడు. మిడిల్ ఆర్డర్ అంటే జట్టుకు వెన్నెముకలాగా ఉండాలి. రోహిత్ మెరుగైన ఆరంభాలు ఇస్తున్నప్పటికీ.. వాటికి స్థిరత్వం తీసుకురావడంలో రాహుల్ విఫలమవుతున్నాడు. మిగతా ఆటగాళ్లు విఫలమవుతున్నప్పటికీ రాహుల్ నిలబడాల్సి ఉండేది. కానీ అతడు కూడా తడబడుతున్నాడు. అంతటి సీనియర్ ఆటగాడు రెండవ వన్డేలో 0 పరుగులకు అవుట్ కావడం నిరాశ కలిగించింది. అతడు గనుక ఆడి ఉంటే బాగుండేదని" మాజీ క్రికెటర్లు అంటున్నారు. రాహుల్ వల్ల రిషబ్ పంత్ ను జట్టుకు దూరం చేశారు. అతడిని గనుక ఆడించి ఉంటే భారత్ కచ్చితంగా సిరీస్ గెలిచి ఉండేదని సీనియర్ క్రికెటర్లు అభిప్రాయపడుతున్నారు. మరో వైపు తొలి వన్డే టై కాగా, రెండవ వన్డేలో టీమిండియా 32 పరుగుల తేడాతో ఓడిపోయింది.. సిరీస్ 1-0 తో వెనుకబడిపోయింది.



# కొంపముంచిన సపోర్ట్ స్టాఫ్ అలసత్వం..



భారత రెజ్లర్ వినేష్ ఫోగట్ డిస్క్వాలిఫికేషన్ వ్యవహారం ప్రతీ ఒక్కరిని బాధిస్తోంది. 100 గ్రాముల అధిక బరువు కారణంగా ఆమెపై అనర్హత వేటు వేయడం దారుణమని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఒలింపిక్ కమిటీ నిర్ణయంపై మండిపడుతున్నారు. మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో పోటీపడిన వినేష్ ఫోగట్ సంచలన ప్రదర్శనతో ఫైనల్‌కు దూసుకెళ్లి భారత్‌కు పతకం ఖాయం చేసిన విషయం తెలిసిందే. తద్వారా ఒలింపిక్స్ చరిత్రలోనే ఫైనల్ చేరిన తొలి మహిళా రెజ్లర్‌గా వినేష్ ఫోగట్ చరిత్ర సృష్టించింది. బుధవారం మధ్యాహ్నం 12.45కు వినేష్ ఫోగట్ అమెరికాకు చెందిన సారా హిండెబ్రాండ్‌తో ఫైనల్ ఆడాల్సి ఉంది. అయితే ఈ మ్యాచ్‌కు ముందు ఆమె తన కేటగిరి కంటే 100 గ్రాముల బరువు ఎక్కువగా ఉండటంతో ఒలింపిక్స్ కమిటీ అనర్హత వేటు వేసింది. దాంతో పతకం లేకుండానే వెనుదిరిగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒలింపిక్స్ రూల్స్ ప్రకారం డిస్క్వాలిఫై అయిన ప్లేయర్‌కు ఏ పతకం ఇవ్వరు. దాంతో మహిళల 50 కేజీల ఫ్రీస్టైల్ విభాగంలో బ్రాంజ్, గోల్డ్ మెడల్ మాత్రమే ఇవ్వనున్నారు. వినేష్ ఫోగట్ డిస్క్వాలిఫికేషన్ వ్యవహారంలో ఆమె సపోర్ట్ స్టాఫ్ అలసత్వం కూడా ఉందని నెటిజన్లు మండిపడుతున్నారు. మంగళవారం ఆమె ఆడిన మూడు మ్యాచ్‌లకు నిర్ణీత బరువు ఉన్న వినేష్ ఫోగట్ బరువు ఎలా పెరిగిందని ప్రశ్నిస్తున్నారు. ఎనర్జీ కోసం ఆమెకు అందించిన ఫ్ల్యూయిడ్స్ ఆమె బరువును పెంచాయా? లేక కుట్రపూరితంగా డిస్క్వాలిఫై అయ్యేలా చేశారా? అనే సందేహాలు రేకెత్తుతున్నాయి. అధిక బరువు ఉందని గ్రహించిన వినేష్ ఫోగట్ రాత్రంతా బరువు తగ్గేందుకు తీవ్రంగా శ్రమించినట్లు తెలుస్తోంది. అయినప్పటికీ ఆమె 100 గ్రాములు ఎక్కువగానే ఉంది. ఈ విషయం తెలిసినప్పుడు ఫైనల్ నుంచి తప్పుకుంటే కనీసం సిల్వర్ మెడల్ లభించేది కదా? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు. డీహైడ్రేషన్‌కు గురైన వినేష్ ఫోగట్ ఒలింపిక్స్ విలేజ్‌లోని ఆసుపత్రిలో కూడా చేరింది. ఇదే విషయాన్ని సాకుగా చూపించి ఫైనల్ నుంచి తప్పుకుంటే సిల్వర్ మెడల్ వచ్చేదని నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. సపోర్ట్ స్టాఫ్ అలసత్వం వినేష్ ఫోగట్ కొంపముంచిందని మండిపడుతున్నారు. ఇందులో కుట్ర కోణం ఉందని కూడా ఆరోపిస్తున్నారు. సమగ్ర విచరాణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## టకటకా నాలుగు వికెట్లు.. ఇక భారతమంతా వాళ్లదే..!



మూడో వన్డేలో భారత జట్టుకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. రెండో వన్డే మాదిరిగానే లంక స్పిన్ ఉచ్చు బిగించగా టాపార్డర్ బ్యాటర్లు డగౌట్‌కు చేరారు. 249 పరుగుల ఛేదనలో ఓపెనర్లు రోహిత్ శర్మ(35), శుభ్‌మన్ గిల్(6)లు స్వల్ప స్కోర్‌కే వెనుదిరిగారు. ఆ కాసేపటికే రిషభ్ పంత్(6) సైతం వికెట్ పారేసుకున్నాడు. దాంతో, పవర్ ప్లేలోనే మూడు వికెట్లు కోల్పోయి టీమిండియా కష్టాల్లో పడింది.ఆ దశలో ఆదుకుంటాడనుకున్న విరాట్ కోహ్లీ(20) దునిత్ వెల్లలగే ఓవర్లో ఎల్బీగా వెనుదిరిగాడు. విరాట్ రివ్యూ తీసుకున్నా లాభం లేకపోయింది. దాంతో 71 పరుగులకే భారత జట్టు 4 కీలక వికెట్లు పడ్డాయి. ప్రస్తుతం శ్రేయస్ అయ్యర్(4), ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్(2)లు ఆచితూచి ఆడుతున్నారు. 12 ఓవర్లకు స్కోర్.. 73/4. ఇంకా టీమిండియా విజయానికి 176 పరుగులు కావాలి.

GS9TV తెలుగు
తెలంగాణ వీణ
తెలుగు దినపత్రిక
విలేకరులు కావలెను
GS9TV కేబుల్ ఛానల్, తెలంగాణ వీణ తెలుగు దినపత్రికకు
అన్ని జిల్లాల నుండి విలేకరులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి.
సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు
8328209811
9703024024

# వయనాడ్ బాధితులకు ప్రభాస్ అండ

**- 2 కోట్ల విరాళం ప్రకటించినట్లు టీమ్ ప్రకటన**



కష్టాల్లో ఉన్నవారికి చేయూత అందించడానికి నటుడు ప్రభాస్ ఎప్పుడూ ముందుంటారు. తాజాగా ఆయన మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లాలో చోటుచేసుకున్న విషాదాన్ని దృష్టిలో ఉంచుకుని భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈమేరకు కేరళ సీఎం రిలీఫ్ ఫండ్‌కు ప్రభాస్ రూ.2 కోట్లు విరాళం ఇస్తున్నట్లు ఆయన టీమ్ తెలిపింది. దీనిపై సినీ ప్రియులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. టాలీవుడ్ నుంచి అంత మొత్తంలో విరాళాన్ని చెల్లించిన హీరో ఆయనే కావడం విశేషమని నెటిజన్లు అనుకుంటున్నారు. ఆయన గొప్ప మనసుని మెచ్చుకుంటున్నారు. వయనాడ్ జిల్లాలో కొండచరియలు విరిగిపడి వందలాది మంది ప్రాణాలు కోల్పోయిన ఘటన అందరినీ కలచివేస్తోంది. సహాయక చర్యల కోసం పలువురు సినీతారలు ముందుకొచ్చి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఆ విషాద ఘటనపై స్పందించిన చిరంజీవి, రామ్‌చరణ్ రూ.కోటి విరాళంగా ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.25 లక్షలు కేరళ సీఎం సహాయ నిధికి అందిస్తున్నట్లు తెలిపారు. హీరో సూర్య, ఆయన భార్య జ్యోతిక, సోదరుడు కార్తి సంయుక్తంగా రూ.50 లక్షలు, నయనతార - విఘ్నేశ్ శివన్ దంపతులు రూ.20 లక్షలు మలయాళ నటులు మమ్ముట్టి, ఆయన తనయుడు దుల్కర్ సల్మాన్ కలిపి రూ.35 లక్షలు, ఫహాద్ ఫాజిల్ రూ.25 లక్షలు, కమల్ హాసన్ రూ. 25 లక్షలు, విక్రమ్ రూ.20 లక్షలు, రష్మిక రూ.10 లక్షల విరాళం ప్రకటించారు. మరోవైపు నటుడు మోహన్‌లాల్ స్వయంగా సహాయక చర్యల్లో పాల్గొన్నారు. తాను వ్యవస్థాపకుడిగా ఉన్న విశ్వశాంతి ఫౌండేషన్ ద్వారా రూ. 3 కోట్ల విరాళం బాధితుల కోసం ఇస్తున్నట్టు తెలిపారు.

# అఖిల్ అక్కినేనికి కలసిరాని కాలం

**- ఓ మంచి సినిమా కోసం తండ్రి నాగ్ యత్నాలు**



హీరోగా అఖిల్ అక్కినేనికి కలిసి రావడం లేదు. చిన్నప్పుడు చేసిన 'సిసింద్రీ', గెస్ట్ అప్పీరియెన్స్ ఇచ్చి 'మనం' మినహా.. అఖిల్‌కు చెప్పుకోవడానికి సరైన హిట్ ఇంత వరకు పడలేదనే చెప్పుకోవాలి. ఎలాగైనా అఖిల్‌కి ఓ బ్లాక్‌బస్టర్ ఇవ్వాలని తండ్రి నాగార్జున చేయని ప్రయత్నాలు లేవు. భారీ బడ్జెట్‌తో తెరకెక్కి, ఎన్నో అంచనాల నడుమ విడుదలైన 'ఏజెంట్' మూవీ కూడా అఖిల్‌కు సక్సెస్‌ని ఇవ్వలేకపోయింది. ఆ సినిమా వచ్చి సంవత్సరం పూర్తయినా.. ఇంత వరకు అఖిల్ తర్వాత సినిమాకు సంబంధించి ఎటువంటి ప్రకటనా రాలేదంటే.. అఖిల్ విషయంలో అక్కినేని ఫ్యామిలీ ఎంత డైలామాలో ఉందో అర్థం చేసుకోవచ్చు. అసలు అఖిల్ కు ఎలాంటి సినిమా పడాలి? అఖిల్‌ని ఎలా ప్రేక్షకులలో నిలబెట్టాలి? అనే ఆలోచనలో ఉన్న అక్కినేని ఫ్యామిలీ.. చివరకు ఓ నిర్ణయానికి వచ్చినట్లుగా తెలుస్తోంది. అఖిల్ చేయబోయే తదుపరి సినిమా కోసం.. కింగ్ నాగార్జునతో పాటు యువసామ్రాట్ అక్కినేని నాగచైతన్య కూడా రంగంలోకి దిగబోతున్నట్లుగా టాలీవుడ్‌లో టాక్ వినబడుతోంది. నాగార్జున, నాగచైతన్యలు.. అఖిల్ తదుపరి సినిమాను నిర్మించాలనే ఆలోచనలో ఉన్నారట. త్వరలోనే ఈ సినిమాకు సంబంధించి అనౌన్స్‌మెంట్ రానుందనేలా టాలీవుడ్ సర్కిల్స్‌లో వార్తలు వినబడుతున్నాయి. వాస్తవానికి 'ఏజెంట్' తర్వాత అఖిల్ చేయబోయే సినిమా యూవీ క్రియేషన్స్ బ్యానర్‌లో ఉంటుందనేలా ఏడాది కాలంగా ప్రచారం జరుగుతూనే ఉంది కానీ.. ఈ ప్రాజెక్ట్ ముందుకు వెళుతున్నట్లుగా అయితే ఎటువంటి అప్డేట్ ఇంత వరకు రాలేదు. ఆ ప్రాజెక్ట్ సంగతి ఏమోగానీ.. ఇప్పుడు ఓ యువ దర్శకుడు చెప్పిన స్టోరీ నచ్చటంతో అఖిల్‌తో సినిమా చేసేందుకు నాగార్జునతో పాటు, నాగ చైతన్య కూడా రంగంలోకి దిగుతున్నట్లు సమాచారం. కిరణ్ అబ్బవరంతో 'వినరో భాగ్యము విష్ణు కథ' వంటి హిట్టు సినిమా తీసిన మురళీ కిషోర్ చెప్పిన కథ నచ్చడంతో.. అఖిల్ నెక్ట్స్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా ఉండబోతుందని, ఈ సినిమాకు 'లెనిన్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లుగా తెలుస్తోంది. అంతా సెట్టయితే.. అన్నపూర్ణ స్టూడియోస్‌కు అనుబంధంగా మనం ఎంటర్‌ప్రైజెస్ అనే బ్యానర్‌లో ఈ సినిమాను నాగార్జున, చైతన్య నిర్మించాలని చూస్తున్నారని టాక్. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆనందోబ్రహ్మకు సీక్వెల్




తెలుగు సినీ పరిశ్రమలో ఇప్పుడు సీక్వెల్స్‌కు, ఫ్రాంఛైజీలకు మంచి సీజన్ నడుస్తోంది. ప్రస్తుతం తెలుగులో పలు సీక్వెల్స్ సెట్స్ మీద వున్నాయి. ఇందులో ఈ భాగంగానే తాప్సీ కథానాయికగా నటించిన విజయవంతమైన హారర్ కామెడీ థ్రిల్లర్ ఆనందో బ్రహ్మకు సీక్వెల్ రాబోతుంది. ఇంతకు ముందు ఆనందో బ్రహ్మ చిత్రాన్ని తెరకెక్కించిన దర్శక నిర్మాత మహి.వి.రాఘవ ఈ సీక్వెల్‌ను రూపొందించడానికి సన్నాహాలు చేస్తున్నాడు.ప్రస్తుతం ఆనందో బ్రహ్మకు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ మొదలయ్యాయి. అయితే ఈ చిత్రం మొదటిభాగంలో నటించిన కథానాయిక తాప్సీని ఒప్పించే పనిలో వున్నాడు మహి. ఈ సీక్వెల్ కోసం ఆమెను సంప్రదించి ఒప్పించినట్లు తెలిసింది. అంతేకాదు ఈ సినిమలో ఓ యంగ్‌హీరో కూడా ముఖ్యపాత్రలో కనిపించబోతున్నాడు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ, హిందీ, కన్నడ భాషల్లో ఈ చిత్రాన్ని చేయాలనే ఆలోచనలో వున్నారు దర్శక నిర్మాతలు. ఆనందో బ్రహ్మను తమిళంలో పెట్రోమాక్స్‌గా రిమేక్ చేయగా.. ఇందులో తమన్నా కథానాయికగా నటించింది.

# రామ్‌చరణ్ అభిమానులకు శుభవార్త

**- పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో గేమ్ ఛేంజర్**


గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, సెన్సేషనల్ డైరెక్టర్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతోన్న భారీ బడ్జెట్ చిత్రం 'గేమ్ చేంజర్' మూవీ మీద ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్, జీ స్టూడియోస్ బ్యానర్స్‌పై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తోన్న ఈ సినిమాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వాని హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇప్పటికే వదిలిన పోస్టర్స్, 'జరగండి జరగండి..' సాంగ్ మినహా సరైన అప్డేట్ మాత్రం ఇప్పటి వరకు మేకర్స్ నుంచి రాలేదనే చెప్పుకోవాలి. ఈ విషయంలో నిరాశలో ఉన్న ఫ్యాన్స్‌కు.. ఇకపై అప్డేట్స్ బీభత్సంగా ఉంటాయనేలా హింట్ వచ్చేసింది. అవును.. ఈ సినిమాకు సంబంధించి తాజాగా మేకర్స్ ఓ అధికారిక అప్డేట్‌ను ఇచ్చారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ ముగించుకుని డబ్బింగ్ కార్యక్రమాలను జరుపుకుం టున్నట్లుగా.. అందుకు సంబంధించిన ఫొటోలతో మేకర్స్ శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. దీంతో ఇప్పటి వరకు ఫ్యాన్స్‌కు ఉన్న అనుమానాలు తొలగినట్లయింది. ఇంత వరకు సినిమా షూటింగ్ ఏ స్టేజ్‌లో ఉందో తెలియం దు. డిసెంబర్ రిలీజ్ అంటున్నారా? డిసెంబర్‌కి నిజంగా 'గేమ్ చేంజర్' విడుదల ఉంటుందా? అనే మెగాభిమానులకు ఈ అప్డేట్ కాస్త క్లారిటీని ఇచ్చినట్లయింది. దీంతో.. 'గేమ్ చేంజర్' ట్యాగ్‌ని వారు వైరల్ చేస్తూ.. ట్రెండింగ్‌లోకి తీసుకొచ్చారు. విలక్షణ నటుడు ఎస్.జె. సూర్య కూడా ట్విట్టర్ వేదికగా ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు యమా జోరుగా జరుగుతున్నట్లుగా వెల్లడించారు. రీసెంట్‌గా హీరోయి న్ కియారా అద్వానీ పుట్టినరోజును పురస్కరిం చుకుని 'గేమ్ ఛేంజర్' నుంచి ఆమె లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. చూపు తిప్పుకోవటం కష్టం అనేంత బ్యూటీగా కియారా ఈ లుక్‌లో కట్టి పడేసింది. ఇక లార్జర్ దేన్ లైఫ్ చిత్రాలను అబ్బురపరిచే రీతిలో తెరకెక్కించే శంకర్ ఇప్పటి వరకు తెరకెక్కించిన సినిమాలను మించేలా 'గేమ్ ఛేంజర్'ను రూపొంది స్తున్నట్లుగా మేకర్స్ చెబుతున్నారు. 'గేమ్ చేంజర్' సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్ తమన్ సంగీత సారథ్యం వహిస్తున్నారు. ప్రము ఖ ఆడియో కంపెనీ సారేగమ ఈ సినిమా ఆడియో రైట్స్‌ను ఫ్యాన్సీ రేటుకు దక్కిం చుకుంది. క్రిస్మస్ సందర్భంగా ఈ పాన్ ఇండియా చిత్రాన్ని వరల్డ్ వైడ్‌గా రిలీజ్ చేసేందుకు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు.






# తమిళ బ్లాక్ బ్లస్టర్ సూపర్ డీలక్స్ 9న విడుదల

కోలీవుడ్‌లో ఎప్పుడో విడుదలై ఘన విజయం సాధించిన మాస్టర్ పీస్ చిత్రం.. ఇన్నాళ్ల తర్వాత తెలుగులో గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమైంది. మక్కల్ సెల్వన్ విజయ సేతుపతి, 'పుష్ప' ఫేమ్ ఫహాద్ ఫాసిల్ , సమంత ముఖ్య పాత్రల్లో రమ్యకృష్ణ, మిస్కిన్, గాయత్రి, భగవతి పెరుమాళ్ ఇతర ముఖ్య పాత్రల్లో నటించిన మాస్టర్ పీస్ చిత్రం 'సూపర్ డీలక్స్'. ఈ సినిమా తమిళ్‌లో బ్లాక్‌బస్టర్ విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పుడీ మూవీ ఆగస్ట్ 9న తెలుగులో గ్రాండ్ రిలీజ్ సిద్ధమైంది. విజయ్ సేతుపతిలోని విలక్షణతను చాటిన ఈ సినిమా తమిళ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. విజయ్ సేతుపతి ఈ సినిమాలో స్పెషల్ లేడీ క్యారెక్టర్ రోల్‌లో నటించారు. ఆయన చేసిన పాత్రకుగానూ ఎన్నో అవార్డ్స్ అందుకున్నారు. ఫహాద్ ఫాసిల్, సమంత, రమ్యకృష్ణ పాత్రలు ఈ సినిమాకు మరో ప్రత్యేక ఆకర్షణ. యువన్ శంకర్ రాజా మ్యూజిక్ అందించారు. నాలుగు విభిన్న కథలను జోడించి చిత్రీకరించిన ఈ చిత్రం ఎన్నో అవార్డులను, క్రిటిక్స్ నుంచి అద్భుతమైన రెస్పాన్స్ అందుకుంది. తమిళంలో బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచిన సూపర్ డీలక్స్ సినిమా ఇప్పుడు తెలుగులోనూ ఘన విజయం సాధిస్తుందని మేకర్స్ భావిస్తున్నారు. ఆగస్ట్ 9న టాలీవుడ్‌లో పలు సినిమాలు రిలీజ్‌కు ఉన్నప్పటికీ.. 400కి పైగా థియేటర్లలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నట్లుగా మేకర్స్ అధికారికంగా ప్రకటించారు.







Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written